



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 15, పేజీలు - 08

మంగళవారం, జూన్ 17, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





# రైతు భరోసా నిధులు విడుదల

- 9 రోజుల్లో 9 వేల కోట్లు జమ
- రైతుల కోసం ఇప్పటివరకూ రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు
- రైతు నేస్తం కేంద్రాలు ప్రారంభించిన సీఎం
- రైతు నేస్తం కార్యక్రమంలో సీఎం కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 9 రోజుల్లో 9 వేల కోట్లు రూపాయలు రైతుల ఖాతాల్లో వేస్తోంది. రైతునేస్తం వేదికగా బటన్ నొక్కి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రైతు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరన్నారు. ఎమ్మెల్యేగా గెలవాలన్నా, పార్లమెంటుకు వెళ్లాలన్నా, ముఖ్యమంత్రి అవ్వాలన్నా రైతులు అండగా ఉండాలన్నారు. గతంలో పదవులు అనుభవించినవాళ్లు, పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయనివారు వీధి నాటకాలకు బయలుదేరారు అని విమర్శించారు. పదేళ్ల పాలనలో నెత్తిమీద అప్పు, చేతిలో చిప్ప పెట్టారని బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. వాళ్లు పదేళ్లలో చేసిన విధ్వంసం వందేళ్లైనా కోలుకోలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని దిగజారిన ఆర్థిక వ్యవస్థగా మార్చి అప్పగించారని ఆరోపించారు. అద్దాల మేడలు కట్టి, రంగుల గోడలు చూపించారని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్ మెంట్, రైతు రుణమాఫీ చేయలేని పరిస్థితికి

2లో..

## భారత ప్రధానికి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం..

- భారతీయులకు అంకితం చేసిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత ప్రధాని నరేంద్ర మోదీకి సైప్రస్ దేశం అరుదైన గౌరవాన్ని అందించింది. సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారమైన 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ %×××%'తో మోదీని సత్కరించింది. ప్రస్తుతం సైప్రస్ పర్యటనలో ఉన్న ప్రధాని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును స్వీకరించారు.

2లో..



మృతుల కుటుంబాల

## నిరీక్షణ

2లో..



ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలు..

ఇరాన్ సంచలన ప్రకటన

2లో..



భారత్‌తో యుద్ధమే,

మాకు వేరే ఆప్షన్ లేదు

2లో..



## అమెరికాలో

కాల్పుల కలకలం

2లో..

# వరల్డ్ రికార్డుకు రెడీ

- యోగా డే ఏర్పాట్లు స్వయంగా పరిశీలన
- విశాఖలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం
- యోగాంధ్ర కార్యక్రమంపై చంద్రబాబు సమీక్ష
- ప్రపంచ రికార్డు లక్ష్యంగా భారీ యోగా కార్యక్రమం
- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న 'యోగాంధ్ర' అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆర్కే బీచ్‌ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు

2లో..

## వైసీపీకి కొత్త వ్యూహకర్త

- జగన్ ఏరి కోరి ఎంపిక



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఏడాది పాలన పూర్తి చేసుకున్న కూటమి పార్టీలు ఇప్పుడు రాజకీయ వ్యూహాల పైన ఫోకస్ చేసాయి. వైసీపీ లక్ష్యంగా టీడీపీ కొత్త కార్యాచరణ అమలు చేస్తోంది. ఇదే సమయంలో జగన్ అలర్ట్ అయ్యారు. ఏడాది కాలం పూర్తి కావటంతో రాజకీయంగా తన ప్రణాళికలు అమలుకు సిద్దం అవుతున్నారు. అందులో భాగంగా కొత్తగా రాజకీయ వ్యూహకర్త ను ఖరారు చేసినట్లు సమాచారం. 2019, 2024 ఎన్నికల్లోనూ వైసీపీ కోసం ఐ ప్యాక్ పని చేసింది.

2లో..

## స్థానిక సంస్థల ఎన్నికల కోసమే డైవర్షన్

- ఏసీబీ విచారణ తర్వాత కేటీఆర్ ఆరోపణలు
- హెచ్ఎండీఏ నిధుల దుర్వినియోగంపైనే ప్రధానంగా ప్రశ్నలు
- ఎఫ్ఈవోకు నిధులు బదిలీ చేశా, లబ్ధి పొందలేదన్న కేటీఆర్
- ఇప్పటికే 3 సార్లు పిలిచారు, ఇంకో 30 సార్లైనా వస్తా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** స్థానిక సంస్థలకు వెళ్లేందుకే బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఏసీబీ ఆఫీసులో విచారణ ముగిసిన తర్వాత తెలంగాణ భవన్ కు వచ్చారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నాలుగు గోడల మధ్య ఎందుకు నాలుగు కోట్ల మంది ముందు లైడిటెక్టర్ సవాల్ విసిరితే రేవంత్ పారిపోయాడని కేటీఆర్ విమర్శించారు. ఫార్ములా

2లో..

# పొంగులేటి తీరుపై పీసీసీ చీఫ్ ఆగ్రహం

- స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రకటనలపై అసంతృప్తి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సమన్వయ లోపాలు మరోసారి స్పష్టమయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన ప్రకటనపై టీపీసీసీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. రిజర్వేషన్ల వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన అంశాలతో ముడిపడి ఉన్న స్థానిక ఎన్నికల ప్రక్రియపై మంత్రివర్గంలో చర్చించకుండానే బహిరంగంగా మాట్లాడటాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ పరిణామం అధికార పక్షంలో వివిధ శాఖల మంత్రులు, పార్టీ అధిపతి మధ్య స్పష్టమైన సమాచార మార్పిడి, క్రమశిక్షణ ఆవశ్యకతను తెలియజేస్తోంది.

**- స్థానిక సంస్థల ఎన్నికలు..**

తెలంగాణలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపల్ సంస్థల పాలకవర్గాల

2లో..

# జనగణనకు కేంద్రం గెజిట్

- వచ్చే ఏడాది అక్టోబర్ లో ప్రారంభం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా 16వ జనాభా గణనకు సంబంధించి కేంద్ర హోంశాఖ ఈ రోజు గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది 8వ జనగణన కావడం గమనార్హం. ఈ కార్యక్రమాన్ని రెండు దశల్లో డిజిటల్ గా నిర్వహించి, 2027 మార్చి 1 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. జనగణనలో భాగంగా తొలిసారి కులాల వారీగా కూడా గణాంకాలను సేకరించనున్నారు. ఈ సమగ్ర ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పనిచేయనున్నారు. వీరికి సహాయంగా మరో 1.34 లక్షల

3లో..

## బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట

- సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో నమోదైన కేసు కొట్టివేత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గతంలో ఆయనపై నమోదైన ఒక కేసును ఉన్నత న్యాయస్థానం సోమవారం కొట్టివేసింది. 2021 నవంబర్ 15వ తేదీన

2లో..

## కళాశాలల్లో క్షేత్ర స్థాయి పరిశీలనకు

# అధికారులతో కమిటీ



- మూడేళ్లలో అన్ని కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో ఉండాలి
- నర్సింగ్ కళాశాలల్లో ఆప్షనల్‌గా జపనీస్ ఉండాలి
- వైద్యారోగ్య సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి
- ప్రతి నెల వైద్యారోగ్య, విద్యా శాఖలపై సమీక్ష

3లో..

## మెడికల్ కాలేజీలపై

## ఇప్పుడు కమిటీ వేయడం హాస్యాస్పదం



- రేవంత్ రెడ్డిపై హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్: చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉందని తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల భవితవ్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రశ్నార్థకంగా మారడం అత్యంత శోచనీయం అన్నారు.

3లో..

# మృతుల కుటుంబాల నిరీక్షణ

**– మృతదేహాల గుర్తింపులో ఇబ్బందులు**

**న్యూఢిల్లీ** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం.. వందల కుటుంబాలకు తీరని శోకాన్ని మిగిల్చింది. ప్రమాదం జరిగి 72 గంటలు పూర్తి అయినా.. కొందరి మృతదేహాలు ఇంకా గుర్తించలేదు. దీంతో ఇప్పటికే విమానం కూలిన ఘటనలో తమకు కావాల్సిన వారిని కోల్పోయి తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్న కుటుంబ సభ్యులకు కనీసం వారి మృతదేహాలు కూడా అందకపోవడంతో మరింత బాధలో కూరుకుపోతున్నారు. ఈ క్రమంలోనే విమాన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు మృతదేహాల గుర్తింపు కోసం పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. ఈ క్రమంలోనే ఈ ప్రమాదంలో చనిపోయిన 22 ఏళ్ల యువతి ఆచూకీ కోసం ఆమె మేనమామ మిస్త్రీ జిగ్నేష్, ఆయన కుటుంబం ఈ నెల 12వ తేదీ నుంచి అహ్మదాబాద్‌లోని సివిల్ ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నారు. డీఎన్ఏ పరీక్షలు నిర్వహించిన తర్వాత 72 గంటల్లో మృతదేహాన్ని అప్పగిస్తామని అధికారులు మిస్త్రీ జిగ్నేష్‌కు మొదట చెప్పారు. అయితే రోజులు గడుస్తున్నా ఘటనా స్థలంలో ఇంకా కొన్ని మృతదేహాల కోసం గాలింపు చేపడుతుండటం మృతదేహాల గుర్తింపు ప్రక్రియ మరింత ఆలస్యం కావచ్చని జిగ్నేష్‌కు అధికారులు వెల్లడించారు. తన మేన కోడలు అవశేషాలు ఇంకా దొరక్కపోతే ఎలా ఇలా వేచి ఉండటం తమను తీవ్రంగా బాధిస్తోందని జిగ్నేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే జిగ్నేష్ చేసిన వ్యాఖ్యలపై స్పందించడానికి అధికారులు నిరాకరించారు. ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ అధికారులు వెల్లడించారు.
మరోవైపు బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలడంతో అందులోని విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. 35 మందికిపైగా విద్యార్థులు మరణించారు. ఇక విమానం ఢీకొన్న క్యాంటీన్ సహా హాస్టల్‌లోని 4 వార్డులను ఇప్పటికే అధికారులు ఖాళీ చేయించారు. దీంతో హాస్టల్ బ్లాక్‌లలో ఉన్న విద్యార్థులు కూడా ఖాళీ చేసి తమ ఇళ్లకు వెళ్లిపోవడం ప్రారంభించారు. ఒక వార్డులో ముగ్గురు మాత్రమే ఉండగా మిగిలిన వారు ఇంటికి వెళ్లిపోయారని హాస్టల్ విద్యార్థులు చెబుతున్నారు. విమానం కూలిన ఘటన వారిని తీవ్రంగా కదిలించిందని ఉన్నవాళ్లు కూడా వెళ్లిపోతారని పేర్కొంటున్నారు. మరోవైపు ఈ విమానం కూలిన ఘటనపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విమానంలోని బ్లాక్ బాక్స్ దొరికినప్పటికీ విమాన ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదు.అయితే ఆస్పత్రిలో డీఎన్ఏ పరీక్షలు చేసి మృతదేహాలను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించేందుకు డాక్టర్లు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే మృతదేహాలు ఎక్కువగా కాలిపోవడంతో వాటిని గుర్తించడం ఇప్పుడు డాక్టర్లకు పెద్ద కష్టంగా మారింది. మృతదేహాల గుర్తింపులో ఎలాంటి తప్పు జరగకుండా జాగ్రత్త పడాలని ప్రతి కుటుంబానికి వారి బంధువుల శరీరాలే అందేలా చూడాలని గాంధీనగర్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్సెస్ డైరెక్టర్ హెచ్‌పీ సంఘ్వి తెలిపారు. డీఎన్ఏ పరీక్షకు సమయం పడుతుందని పేలుడు కారణంగా చాలామంది డీఎన్ఏ దెబ్బతినే ప్రమాదం కూడా ఉందని ఆయన చెప్పారు. ఇక ఫోరెన్సిక్ దంత వైద్యుడు జైశంకర్ పిళ్ళై మాట్లాడుతూ తన టీమ్ మృతదేహాల దంతాలను కూడా చెక్ చేస్తోందని బాగా కాలిపోయిన శరీరాల నుంచి డీఎన్ఏ సేకరించడానికి ఇదే చివరి ఏకైక మార్గం కావచ్చని ఆయన తెలిపారు.మరోవైపు మృతదేహాల కోసం వారి కుటుంబ సభ్యులు నిరీక్షిస్తుండటం వారిని మానసికంగా ఇంకా కుంగదీస్తోంది. చాలామంది మీడియాతో మాట్లాడటానికి కూడా ఇష్టపడటం లేదు. తమ కుటుంబ సభ్యులకు చెందిన మిగిలి ఉన్న శరీరభాగాలను అయినా ఇంటికి తీసుకెళ్లాలని వారు భావిస్తున్నారు. తాము ఏమీ చెప్పలేమని మాటలు కూడా రావడం లేదని పోస్ట్ మార్టం వద్ద బాధిత కుటుంబ సభ్యులు చెబుతున్నారు.ం

## ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలు.. ఇరాన్ సంచలన ప్రకటన

**– అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం నుంచి తప్పుకోనున్నట్లు ప్రకటన**

**ఇరాన్ (ప్రశ్న న్యూస్)** ఇజ్రాయెల్‌తో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రమవుతున్న వేళ ఇరాన్ కీలక ప్రకటన చేసింది. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ) నుంచి వైదొలగడానికి సిద్ధమవుతున్నట్లు టెహ్రాన్ ప్రకటించింది. ఈ విషయాన్ని ఇరాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఇస్మాయిలీ బాఘై సోమవారం వెల్లడించారు.

దీనికి సంబంధించి తమ దేశ పార్లమెంట్ ఒక బిల్లును సిద్ధం చేస్తోందని ఆయన తెలిపారు. సామూహిక జనహనన ఆయుధాల తయారీని తమ దేశం మొదటి నుంచి వ్యతిరేకిస్తోందని బాఘై స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఎన్‌పీటీ నుంచి తప్పుకోవాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్‌పీటీ మాత్రమే కాకుండా అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) సభ్యత్వం నుంచి కూడా వైదొలగే అంశాన్ని ఇరాన్ పరిశీలిస్తోంది.ఇరాన్ అణు కార్యక్రమం 1950వ దశకంలో నాటి పాలకుడు షా రెజా పలావీ హయాంలో అమెరికా సహకారంతో ప్రారంభమైంది. అనంతరం 1958లో ఇరాన్ అంతర్జాతీయ అణుశక్తి సంస్థలో సభ్యత్వం పొందింది. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై ఇరాన్ 1968లో సంతకం చేయగా 1970లో ఆ దేశ చట్టసభ దీనిని ఆమోదించింది. అదే ఏడాది ఈ ఒప్పందం అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం సంతకం చేసిన ఏ దేశం కూడా అణ్వాయుధాలను తయారు చేయడం, సమకూర్చుకోవడం లేదా బదిలీ చేయడం వంటివి చేయరాదు. అయితే, ఇరాన్ పౌర అణు కార్యక్రమం ముసుగులో అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. మరోవైపు, ఇరాన్ అవసరానికి మించి యురేనియంను శుద్ధి చేస్తోందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ కూడా గతంలో ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో, ఇరాన్ అణుబాంబు తయారీకి దగ్గరగా ఉందన్న అనుమానంతో ఇజ్రాయెల్ ఆ దేశంపై ముందస్తు దాడులకు దిగింది. ఇప్పటివరకు నతాంజ్‌తో పాటు పలు ఇరాన్ అణుకేంద్రాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేసిందని, ఈ దాడుల్లో డజనుకు పైగా అణు శాస్త్రవేత్తలు మరణించారని సమాచారం.

# భారత్‌తో యుద్ధమే, మాకు వేరే ఆప్షన్ లేదు

**– పాక్ నేత వివాదాస్పద వ్యాఖ్యలు**

**ఇస్లామాబాద్(ప్రశ్న న్యూస్)** పహల్గమ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌కు సింధు నదీ జలాల ఒప్పందం నిలిపివేయడంతో ఆ దేశం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ నేపథ్యంలోనే సింధు జలాలను విడుదల చేయాలని ఇప్పటికే భారత్‌కు అనేకసార్లు విజ్ఞప్తి చేసింది. పాక్ ప్రభుత్వం నరేంద్ర మోదీ సర్కార్‌కు లేఖలు కూడా రాసింది. అయితే ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్తాన్.. దాన్ని పూర్తిగా ఆపేసేవరకు సింధు జలాల ఒప్పందాన్ని పునరుద్ధరిస్తామని తేల్చి చెప్పింది. ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశాలపై మాత్రమే పాకిస్తాన్‌తో భారత్ చర్చలకు సిద్ధంగా ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ నాయకుడు బిలావల్ భుట్టో జర్దారీ రెండు దేశాలు చర్చలు పునఃప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. మరీ ముఖ్యంగా సింధు నదీ జలాల ఒప్పందం నిలిపివేతపై యుద్ధం తప్పదని హెచ్చరించారు. సింధు జలాల విషయంలో భారత్‌తో యుద్ధమేనని, పాకిస్తాన్‌కు మరో ఆప్షన్ లేదని వెల్లడించారు.

రెండు దేశాల మధ్య ఉన్న అన్ని అపరిష్కృత సమస్యలను పరిష్కరించుకోవడానికి భారత్, పాకిస్తాన్ మధ్య చర్చలు అవసరమని బిలావల్ భుట్టో జర్దారీ తేల్చి చెప్పారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంపై పెరుగుతున్న ఆందోళనల మధ్య పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ కూడా భారత్‌తో చర్చలు కోరుతూ ఇలాంటి ప్రకటన చేసిన కొన్ని రోజులకే బిలావల్ భుట్టో కూడా విజ్ఞప్తి చేయడం గమనార్హం. జర్మన్ బ్రాడ్‌కాస్టర్ డీడబ్ల్యూ ఉర్దూకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిలావల్ భుట్టో పాకిస్తాన్‌కు నీటి సరఫరాను భారత్ అడ్డుకునే చర్య యుద్ధానికి దారితీస్తుందని హెచ్చరించారు.పాకిస్తాన్ నీటి సరఫరాను అడ్డుకోవడానికి భారత్ చేసే ఎలాంటి ప్రయత్నమైనా మనుగడకు ముప్పుగా పరిగణించబడుతుందని బిలావల్ భుట్టో తేల్చి చెప్పారు. ఇది పాకిస్తాన్‌కు యుద్ధం తప్ప మరో మార్గం లేకుండా చేస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. ఇక పాకిస్తాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని అయితే అది తమ దేశ జాతీయ భద్రత లేదా నీటి హక్కుల విషయానికి వస్తే మాత్రం అందులో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. నీటి భద్రత వంటి సమస్యలు చర్చలకు అతీతమని పేర్కొన్నారు. పాకిస్తాన్, భారత్ మధ్య ఉన్న అన్ని అపరిష్కృత సమస్యలు సమగ్ర చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించబడతాయని బిలావల్ భుట్టో అభిప్రాయం వ్యక్తం చేశారు.

భారత్ చర్చలకు రాకపోతే అది వారికి అనుకూలంగా ఉండదని హెచ్చరించారు.భారత్‌ను చర్చలకు తీసుకురావాలని, రెండు దేశాల మధ్య సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాశ్మీర్ సమస్య, జల వివాదాలు, ఉగ్రవాదంతో సహా దక్షిణాసియాలో శాశ్వత శాంతిని నెలకొల్పడానికి ఒక కీలక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని అంతర్జాతీయ సమాజాన్ని ఉద్దేశించి బిలావల్ భుట్టో కీలక వ్యాఖ్యలు చేసిన ఒక రోజు తర్వాత ఈ యుద్ధం హెచ్చరికలు చేశారు. భారత్‌ను చర్చలకు తీసుకురావడానికి పాకిస్తాన్‌కు సహాయం చేయాలని అమెరికాకు కూడా విజ్ఞప్తి చేశారు. మరోవైపు పాకిస్తాన్‌తో చర్చల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే తేల్చి చెప్పారు. ఒకవేళ భారత్, పాక్ మధ్య చర్చలు జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై మాత్రమే ఉంటాయని స్పష్టం చేశారు.
నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఇప్పటికే తెలిపారు. పాకిస్తాన్ గడ్డపై పనిచేస్తున్న ఉగ్రవాద గ్రూపులపై నిర్ణయాత్మక చర్యలు తీసుకునే వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేతను పునఃసమీక్షించబోదని ఇప్పటికే కేంద్రం తన వైఖరిని స్పష్టం చేసింది.

# అమెరికాలో కాల్పుల కలకలం

**– ఘటనలో ముగ్గురి మృతి**

**ఉటా (ప్రశ్న న్యూస్)** అగ్రరాజ్యం అమెరికాలో మరోమారు నెత్తురోడింది. ఉన్మాదుల తుపాకుల తూటాలకు అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. తాజాగా, ఉటా రాష్ట్రంలో జరిగిన ఓ పండుగలో చెలరేగిన కాల్పుల బీభత్సం, పసికందుతో సహా ముగ్గురిని బలిగొంది. ఈ దారుణ ఘటనతో యావత్ అమెరికా ఉలిక్కిపడింది, తుపాకీ సంస్కృతిపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే, ఉటా రాష్ట్రంలోని వెస్ట్ వ్యాలీ సిటీలో గల సెంటెనియల్ పార్క్‌లో ఆదివారం రాత్రి 'వెస్ట్‌ఫెస్ట్' పేరిట జరుగుతున్న వార్షిక కార్నివాల్ ఆనందోత్సాహాల మధ్య ఈ విషాదం చోటుచేసుకుంది. కార్నివాల్ రైడ్‌ల సమీపంలో ఈ ఘాతుకం జరిగినట్లు తెలుస్తోంది. వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు ఈ ఘటనను ధృవీకరిస్తూ, తమ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ప్రాథమిక సమాచారాన్ని వెల్లడించారు. "సెంటెనియల్ పార్క్‌లో జరుగుతున్న వెస్ట్‌ఫెస్ట్‌లో కాల్పులు జరిగాయి. పలువురు బాధితులు ఉన్నారు" అని పోలీసులు తమ పోస్టులో పేర్కొన్నారు.ఈ అమానుష కాల్పుల్లో 8 నెలల పసికందు ఎజ్రా పంతలియోన్, 20 ఏళ్ల పాల్ తాహి, 21 ఏళ్ల ఏంజెలికా చావెజ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరొకరికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని, క్షతగాత్రులను హుటాహుటిన సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తును ముమ్మరం చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, రెండు వర్గాల మధ్య తలెత్తిన ఘర్షణ కాల్పులకు దారి తీసి ఉండవచ్చని, ఇది ప్రతీకార చర్యగా జరిగిన గ్యాంగ్ సంబంధిత దాడిగా పోలీసులు అనుమానిస్తున్నారు. "ఇది యాదృచ్ఛికంగా జరిగిన దాడి కాదు, నిర్దిష్ట వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు" అని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. అగ్రరాజ్యంలో నిత్యకృత్యంగా మారిన తుపాకీ హింసకు ఈ ఘటన మరో చేదు నిదర్శనం. ఇటీవలి కాలంలో ఫిలడెల్ఫియా, బాల్టిమోర్ నగరాల్లో జరిగిన సామూహిక కాల్పుల ఘటనలు మరవకముందే ఉటాలో ఈ దారుణం చోటుచేసుకోవడం గమనార్హం. పౌరుల భద్రత, తుపాకుల నియంత్రణపై అమెరికాలో మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# వైసీపీకి కొత్త వ్యూహకర్త

సారధులు మాత్రం మారారు. ఫలితాలు వేర్వేరుగా వచ్చాయి. దీంతో, జగన్ రాజకీయ వ్యూహకర్త ఎంపిక పైన ఆసక్తి నెలకొంది.

**- కీలక పరిణామాలు**

2019 ఎన్నికల ముందే ప్రశాంత్ కిశోర్ తో వైసీపీ ఒప్పందం చేసుకుంది. రాజకీయ వ్యూహకర్తగా ప్రశాంత్ కిశోర్ నాడు వైసీపీ గెలుపులో కీలక పాత్ర పోషించారు. జగన్ పాదయాత్ర, పార్టీలో చేరికలు, ఎన్నికల హామీలు ప్రచార తీరు వెనుక ఉండి నడిపించారు. ఆ ఎన్నికల్లో జగన్ ఏకంగా 151 సీట్లు గెలిచారు. అయితే.. తరువాత మారిన సమీకరణాలతో 2019 లో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రశాంత్ కిశోర్ రాజకీయ వ్యూహకర్తగా పని చేయనని ప్రకటించారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తరువాత తాను ఈ విధుల నుంచి దూరంగా ఉంటానని వెల్లడించారు. దీంతో, ప్రశాంత్ టీం కే చెందిన ఋషి రాజ్ సింగ్ ఆధ్వర్యంలో ఐ ప్యాక్ టీం అప్పటి నుంచి 2024 ఎన్నికల వరకు వైసీపీ కోసం పని చేసింది. కానీ, 2024 ఫలితాలు పూర్తిగా రివర్స్ అయ్యాయి.

**- జగన్ చర్చలు**

2024 ఎన్నికలకు ముందు అనూహ్యంగా ఢిల్లీ లోని ఒక కీలక నేత జోక్యంతో ప్రశాంత్ కిశోర్ నాడు చంద్రబాబును కలిసారు. ఆ సమయంలో జరిగిన ఒప్పందం మేరకు ఎన్నికలు పూర్తయ్యే వరకు హైదరాబాద్ లోనే మకాం వేసి జగన్ ను ఓడించే వ్యూహాలను కూటమికి ప్రశాంత్ కిశోర్ అందించి విజయం లో కీలక పాత్ర పోషించారు. మద్యం, లాండ్ టైటిల్ యాక్ట్, పెన్షన్ల పెంపు, వాలంటీర్లకు హామీలు వంటి ఆలోచనలు ప్రశాంత్ కిశోర్ సలహాలుగా టీడీపీ నేతల సమాచారం. కొద్ది నెలల క్రితం లోకేష్ ఢిల్లీ పర్యటనలోనూ ప్రశాంత్ కిశోర్ ను కలిసారు. ప్రస్తుత రాజకీయాల పైన చర్చించి సూచనలు సలహాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటు టీడీపీకి 2024 ఎన్నికల ముందు నుంచి పని చేస్తున్న రాబిన్ శర్మ టీం షో టైం కన్సల్టెన్సీ ఇప్పటికీ కొనసాగుతోంది.

**- కొత్త వ్యూహకర్త**

ఇక, ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కువగా బెంగళూరులో ఉంటున్న జగన్ ఇక రాజకీయంగా తన కార్యాచరణ అమలుకు సిద్దం అవుతున్నారు. అందులో భాగంగా ఐ ప్యాక్ లో ప్రశాంత్ కిశోర్ కు సహచరుడిగా పని చేసిన ఒక ప్రముఖ రాజకీయ వ్యూహకర్త తో తన పార్టీకి సేవలు అందించేలా ఒప్పందం చేసుకున్నట్లు పార్టీ ముఖ్య నేతల సమాచారం. 2029 ఎన్నికల వరకు ఆ వ్యూహకర్త సేవలు అందించేలా నిర్ణయం జరిగినట్లు తెలుస్తోంది. ఇక దశలో గతంలో పని చేసిన రిషి రాజ్ సింగ్ తిరిగి సేవలు అందించేందుకు ముందుకు వచ్చినట్లు పార్టీలో ప్రచారం సాగింది. దీని పైన జగన్ ఆసక్తిగా లేరని సమాచారం. ఈ కారణంగానే ఇప్పుడు ఈ సీనియర్ వ్యూహకర్తతో ఒప్పందం ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం పైన జగన్ పార్టీ ముఖ్యుల కు త్వరలో వెల్లడించే అవకాశం ఉంది. 2029 ఎన్నికలే లక్ష్యంగా ఇప్పుడు జగన్ తీసుకున్న నిర్ణయం ఎంత వరకు పార్టీకి మేలు చేస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే డైవర్షన్

ఈ రేసు కేసులో ఒక్క రూపాయి కూడా పక్కకు పోలేదన్నారు. తొమ్మిది గంటల పాటు అడిగిందే అడిగారన్నారు. ఫార్ములా ఈ రేసు వేరే ప్రాంతానికి పోవద్దనే డబ్బులు చెల్లించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లారు కాబట్టి తమనూ జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు. ఈ అంశంపై అసెంబ్లీలో తీర్మానం పెడితే చర్చిద్దామంటే ముందుకు రావడం లేదన్నారు. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ ఏసీబీ అధికారుల ఎదుట హాజరయ్యారు. దాదాపుగా 8 గంటల పాటు కేటీఆర్?ను ప్రశ్నించారు ఏసీబి అధికారులు. విచారణ తర్వాత మళ్లీ పిలుస్తామని చెప్పి పంపేశారు. అక్కనుంటి కేటీఆర్ తెలంగాణ భవన్ కు చేరుకున్నారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ నినాదాలతో హోరెత్తించారు. ఉదయం కేటీఆర్ విచారణకు వెళ్లినప్పటి నుంచి అరెస్టు చేస్తారన్న ప్రచారం జరిగింది. కానీ ఏడు గంటల పాటు విచారణ జరిపి సాయంత్రం ఆరు గంటల సమయంలో పంపేశారు. అవసరమైతే మళ్లీ పిలుస్తామని చెప్పినట్లుగా తెలుస్తోంది. విచారణలో కేటీఆర్ సెల్ ఫోన్ గురించి పోలీసులు వాకబు చేశారు. తాను విచారణకు ఫోన్ తీసుకు రాలేదని కేటీఆర్ సమాధానం చెప్పారు. ఫార్ములా ఈ రేసు జరిగినప్పుడు ఉపయోగించిన ఫోన్ ను స్వాధీనం చేయాలని పోలీసులు ఆదేశించినట్లుగా తెలుస్తోంది. పద్దెనిమిదో తేదీలోపు ఫోన్లు సబ్ మిట్ చేయాలని సూచించినట్లుగా తెలుస్తోంది. అరెస్టు చేస్తారని కేటీఆర్ కూడా అనుమానించారు. ఉదయం కేటీఆర్ ఏసీబీ ఆఫీసుకు వెళ్లేటప్పుడు తనను అరెస్టు చేస్తారన్నట్లుగా మాట్లాడారు. ఒక సారికాదు వంద సార్లు అరెస్టు అవుతామన్నారు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించడానికి కార్యకర్తలు కూడా వచ్చారు. తెలంగాణ భవన్ వద్ద పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలెవరూ ఆ చుట్టుపక్కల ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. టీస్టాళ్లు, హోటళ్లలో ఉండే వారిని పంపేశారు. అనుమానాస్పదంగా ఉన్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇదంతా కేటీఆర్ అరెస్టుకు సన్నాహాలేనని అనుకున్నారు. కానీ ఏసీబీ అధికారులు మాత్రం అలాంటి చాన్స్ తీసుకోలేదు. కేటీఆర్ పదే పదే కావాలని అరెస్టు అయి సానుభూతి తెచ్చుకోవాలన్న ప్రయత్నంలో ఉన్నారని కాంగ్రెస్ నేతలు అనుమానిస్తున్నారు. కేబినెట్ సమావేశానికి ముందు సీతక్క ఇదే విషయం చెప్పారు. జైలుకు పోవాలనే రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. చివరికి కేటీఆర్ అరెస్టు జరగలేదు.

# బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా బండి సంజయ్ ఒక ర్యాలీ నిర్వహించారు. ఆ సమయంలో ఆయన సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో భారీ వాహనాలతో, ముందస్తు అనుమతి లేకుండా కాన్వాయ్‌తో ర్యాలీ చేపట్టారని ఎన్నికల అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పెన్‌పహాడ్ పోలీసులు బండి సంజయ్‌పై కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ బండి సంజయ్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, సదరు కేసును కొట్టివేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# రైతు భరోసా నిధులు విడుదల

తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. వరి వేసుకుంటే ఉరే అని నాటి ప్రభుత్వం చెప్పిందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. వరి వేయండి చివరి గింజ వరకు కొనే బాధ్యత తమదని తాము చెప్పినట్టు వెల్లడించారు. పేదలకు సన్న బియ్యం ఇచ్చేందుకు రైతులను సన్న వడ్లు పండించేందుకు ప్రోత్సహించామన్నారు. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ప్రకటించి రాష్ట్రంలో 60 శాతం సన్న వడ్లు పండించేలా రైతులకు మద్దతుగా ఉంటున్నామని తెలిపారు. సన్న వడ్లు పండించడం వల్లే పేదలకు సన్నంబియ్యం అందించగలుగుతున్నామని పేర్కొన్నారు. వరి పండించడంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని కితాబు ఇచ్చారు. రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా తనకు ఇంతకంటే ఇంకేం కావాలని అభిప్రాయపడ్డారు. పదేళ్లలో 8లక్షల 20 వేల కోట్ల అప్పు మోపి నడుం వంగిపోయే పరిస్థితి తెచ్చారని కేసీఆర్ పాలనపై విరుచుకుపడ్డారు. అప్పులు నెత్తిపై పెట్టి ఇవాళ విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందిస్తున్నామని అన్నారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు. 18 నెలల్లోనే రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని రేవంత్ గుర్తు చేశారు. ఏ గ్రామంలోనైనా సవాల్ విసురుదాం గ్రామ సభలు పెడదాం, గ్రామాల్లో చర్చ పెడదామని రేవంత్ పిలుపునిచ్చారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే పరిస్థితి కల్పించామని తెలిపారు. చావుల పునాదులపై అధికారంలోకి రావాలని దురాలోచనతో ప్రతిపక్షం ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. కొంత కాలమైనా సమయం ఇవ్వరా.? సరిదిద్దుకొనివ్వరా.? అంటూ ప్రశ్నించారు. భార్యాభర్తలు మాట్లాడుకున్నా ఫోన్ ట్యాపింగ్ చేసిన పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేదని రేవంత్ అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను కల్పించామని తెలిపారు. ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని అభిప్రాయపడ్డారు. ప్రజల భవిష్యత్ బాగుంటేనే తమకు ఆనందంగా ఉంటుందన్నారు రేవంత్. ఆ దిశగా రైతులను తీర్చిదిద్దడమే కర్తవ్యమని వెల్లడించారు. రైతులకు సోలార్ పంపుసెట్లతో ప్రయోజనం, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై కలెక్టర్లు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. రైతులు పంట మార్పిడి చేయండని రేవంత్ సూచించారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎవరు ఎన్ని ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని అన్నారు. రాష్ట్రాన్ని బొందల గడ్డగా మార్చిన వాళ్లు సిగ్గులేకుండా విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారత ప్రధానికి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం..

అనంతరం జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ అవార్డును 140 కోట్ల మంది భారతీయులకు అంకితం చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. ఇది రెండు దేశాల మధ్య సంస్కృతి, సోదర భావం, వసుధైవ కుటుంబకం భావనకు ప్రతీక అని చెప్పారు. 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ %×××%' అనేది సైప్రస్ దేశం అందించే అత్యున్నత పౌర పురస్కారం. దేశం కోసం, అంతర్జాతీయ సంబంధాల బలోపేతానికి, ప్రపంచ శాంతి స్థాపనకు చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఆ దేశం ఈ పురస్కారాన్ని అందజేస్తుంటుంది. ప్రధాని మోదీకి ఈ గౌరవం లభించడం భారత దేశానికి అంతర్జాతీయ వేదికలపై లభించిన అరుదైన గుర్తింపుగా విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీయే దీని గురించి మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డును ఇరు దేశాల మధ్య స్నేహ బంధానికి అంకితం చేస్తున్నట్లు చెప్పారు. ఈ గుర్తింపు ఇరు దేశాల మధ్య శాంతి భద్రతలు, సార్వభౌమాధికారాలపై నిబద్ధతను మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. అలాగే భారత్-సైప్రస్ దేశాల మధ్య ఉన్న క్రియాశీల భాగస్వామ్యం భవిష్యత్తులో కొత్త శిఖరాలకు చేరుకుంటుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాలు తమ దేశాల పురోగతిని బలోపేతం చేయడమే కాకుండా సురక్షితమైన, శాంతియుత వాతావరణాన్ని నిర్మించడానికి దోహద పడతాయన్నారు. భారత ప్రధాని సైప్రస్‌ను సందర్శించడం ముచ్చటగా మూడో సారి కాగా.. చివరగా 2002లో వెళ్లారు. సుదీర్ఘ విరామం తర్వాత జరిగిన ఈ పర్యటన ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలకు, స్నేహానికి మరింత బలం చేకూర్చనుంది. ముఖ్యంగా ఈ పర్యటనలో సైప్రస్, టర్కీ మధ్య ఉన్న సంబంధాలు, ఉగ్రవాదంపై పోరాటం వంటి అంశాలు చర్చకు రానున్నాయి.చాలా కాలంగా టర్కీకి, సైప్రస్‌కు మధ్య వివాదాలు ఉన్నాయి. ఈ సమయంలోనే మోదీ సైప్రస్ పర్యటనకు వెళ్లడంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇండియా-పాకిస్తాన్ మధ్య జరిగిన ఘర్షణలో పాకిస్తాన్ టర్కీ, చైనా దేశాలకు చెందిన డ్రోన్లను ఉపయోగించింది. వాటిని భారత సైన్యం సమర్థవంతంగా అడ్డుకుంది.ఈ పర్యటన అనంతరం మోదీ కెనడాలో జరగబోయే జీ7 సమ్మిట్‌లో పాల్గొంటారు. చివరగా క్రొయేషియాలో పర్యటిస్తారు.

# వరల్డ్ రికార్డుకు రెడీ

సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. భద్రతాపరమైన అంశాలపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ, "పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి" అని తెలిపారు. పర్యవేక్షణ బాధ్యతలను సెక్రటేరియట్ యూనిట్ సిబ్బందికి అప్పగించాలని, క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీతనం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "యోగా నిర్వహణలో మనం ఒక కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మంది ఒకే ప్రాంతంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం" అని చంద్రబాబు వెల్లడించారు. "ఉదయం నుంచి నేను ఒకసారి కార్యక్రమ స్థలానికి వెళ్లి అన్ని ఏర్పాట్లను పరిశీలించాను. వర్షం వస్తుందనే అంచనాలతో, అనుకోని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నామని, ఎంతమంది వచ్చినా వారికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గత నెల రోజులుగా లేదా కొద్ది రోజులుగా ఈ కార్యక్రమం కోసం సాధన చేసిన వారందరూ ఇందులో పాలుపంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. పాల్గొనేవారి సౌకర్యార్థం విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు సీఎం వివరించారు. "మొత్తం 34 బారికేడ్లను ఏర్పాటు చేశాం. ప్రతి బారికేడ్‌లో వెయ్యి మంది ఉండేలా స్పష్టమైన మ్యాపింగ్ తయారుచేశాం. వారికి సహాయంగా వాలంటీర్లను, కోచ్‌లను నియమించాం. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు వైద్యులను కూడా అందుబాటులో ఉంచాం" అని చంద్రబాబు తెలిపారు. పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి వంద మందికి ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాటు చేశామని, గతంలో వెయ్యి మందికి ఒకటిగా పొరపాటున చెప్పిన దానిని సవరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఈవెంట్‌లో పాల్గొనేందుకు వచ్చేవారికి వాహన సౌకర్యాలు, వారు ఎప్పుడు బయలుదేరాలి, ఎప్పుడు కార్యక్రమ స్థలానికి చేరుకోవాలనే విషయాలపై కూడా ముందుగానే స్పష్టత ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా 22 అంశాలలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లేదా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నామని, దాదాపు 22 రికార్డులు వచ్చే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "ఈ రికార్డులను కూడా నమోదు చేయడం కోసం ముందుకు పోతున్నాం" అని చంద్రబాబు వివరించారు. మొత్తం మీద, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పునరుద్ఘాటించారు.

# పొంగులేటి తీరుపై పీసీసీ చీఫ్ ఆగ్రహం

గడువు గతంలోనే ముగిసింది. అయితే, బీసీ (వెనుకబడిన తరగతులు) రిజర్వేషన్ల శాతాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం సమగ్ర కుల గణనను చేపట్టాలనే నిర్ణయం తీసుకోవడంతో ఎన్నికల ప్రక్రియ ఆలస్యమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను అసెంబ్లీలో ఆమోదించినప్పటికీ, న్యాయపరమైన చిక్కులు, సాంకేతిక అంశాలు ఇంకా పూర్తిగా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఏ ప్రకటన అయినా అత్యంత సున్నితంగా, పకడ్బందీ ప్రణాళికతో చేయాల్సిన అవసరం ఉంది. ఇలాంటి కీలక సమయంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటన చేయడం పార్టీ అంతర్గత సంప్రదింపుల లేమిని సూచిస్తుందని మహేశ్ గౌడ్ భావించినట్లు తెలుస్తోంది. మహేశ్ కుమార్‌గౌడ్ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ మంత్రివర్గంలో చర్చించాల్సిన అంశాలను ముందుగానే మీడియాతో పంచుకోవడం సరికాదని నొక్కిచెప్పారు. పార్టీలో అంతర్గత సంప్రదింపులు, స్పష్టమైన విధాన నిర్ణయాలు లేకుండా అలాంటి ప్రకటనలు చేయవద్దని ఆయన సూచించారు. 'ఒకరి మంత్రిత్వ శాఖ అంశంపై వేరొకరు మాట్లాడటం ఏంటి?' అని ప్రశ్నిస్తూ మంత్రులు తమ శాఖల పరిధిలోని అంశాలపైనే దృష్టి సారించాలని హితవు పలికారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలు, అత్యంత సున్నితమైన విషయాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, అన్ని కోణాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన స్పష్టంచేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా, పార్టీ లైన్‌ను పటిష్టంగా ఉంచడం నాయకుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం మహేశ్ గౌడ్ బాధ్యత. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో ఏ చిన్న అభిప్రాయ భేదం అయినా ప్రజలకు తప్పుడు సంకేతాలను పంపుతుంది. ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో తన పట్టును బలపరచుకోవాలని చూస్తున్న తరుణంలో నాయకుల మధ్య ఐక్యత, ఏకరూప సందేశం అత్యవసరం.
పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యల ద్వారా పార్టీకి ఏదైనా నష్టం వాటిల్లే అవకాశం ఉందని మహేశ్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామం పార్టీ క్రమశిక్షణ, అధికారిక ప్రకటనల విషయంలో మరింత కఠినమైన విధానాలను అమలు చేయడానికి దారితీయవచ్చు.

# జనగణనకు కేంద్రం గెజిట్

మంది ఇతర సిబ్బంది కూడా ఈ విధుల్లో పాలుపంచుకోనున్నారు.జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ఈసారి పూర్తిగా డిజిటల్ రూపంలో జరగనుంది. గణన సిబ్బంది ట్యాబ్లెట్ పరికరాల ద్వారా వివరాలను నమోదు చేస్తారు. అంతేకాకుండా, ప్రజలు తమ వివరాలను తామే సొంతంగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించనుంది. ఇందుకోసం ప్రత్యేక పోర్టళ్లు, మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తీసుకురానుంది. సేకరించిన సమాచారం యొక్క భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. డేటా సేకరణ, బదిలీ మరియు నిల్వ ప్రక్రియలను అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలతో నిర్వహిస్తామని తెలిపింది. 15 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక సమాచారాన్ని అందించనుంది.

**- జనగణన తేదీలు ఇవే..**

కేంద్రపాలిత ప్రాంతాలైన లడఖ్, జమ్మూకశ్మీర్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 2026 అక్టోబర్ 1 అర్ధరాత్రి నుంచి జనగణన ప్రారంభమవుతుందని కేంద్ర ప్రభుత్వం సోమవారం (జూన్ 16) మధ్యాహ్నం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. దేశంలోని మిగిలిన అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 2027 మార్చి 1 అర్ధరాత్రి నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుంది.

**- రెండు దశల్లో గణన..**

మొదటి దశ, అంటే ఇంటి జాబితా ఆపరేషన్ (హెచ్‌ఎల్‌ఓ)లో, ప్రతి ఇంటికి సంబంధించిన గృహనిర్మాణ పరిస్థితులు, ఆస్తులు, సౌకర్యాల గురించి సమాచారం సేకరిస్తారు. రెండవ దశ అయిన జనాభా గణన (పీఈ)లో, ప్రతి కుటుంబంలోని ప్రతి వ్యక్తికి సంబంధించిన జనాభా, సామాజిక–ఆర్థిక, సాంస్కృతిక వివరాలతో పాటు వారి కులాల సమాచారాన్ని కూడా సేకరిస్తారు.

# కళాశాలల్లో క్షేత్ర స్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో 34 మెడికల్ కాలేజీలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం కావాలి, నిధులు ఎంత కావాలి తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు సర్కార్ అందించాల్సిన సహాయం వివరాలతో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై సీఎం ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్షించారు. జాతీయ వైద్య మండలి రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపాన్ భాషను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, మన నర్సింగ్ సిబ్బందికి జపాన్‌లో డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను తీసుకురావడంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి నెలా మూడో వారంలో విద్యా, వైద్య రంగాల శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం ఆదేశించారు.

# మెడికల్ కాలేజీలపై ఇప్పుడు కమిటీ వేయడం హాస్యాస్పదం

26 మెడికల్ కాలేజీల్లో సౌకర్యాలు, వసతులు నిబంధనలకు అనుగుణంగా లేవని జూన్ 18 న హెల్త్ సెక్రటరీ, డిఎంఇ నేషనల్ మెడికల్ కౌన్సిల్ ముందు ప్రత్యక్షంగా హాజరుకావాలని నోటీసులు ఇవ్వడం తెలంగాణ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అన్నారు. 'ఇంత ముఖ్యమైన విషయంపై ఆలస్యంగా మేల్కొన్న సీఎం రేవంత్ రెడ్డి నేడు కమిటీ వేయడం హాస్యాస్పదం. పరిపాలన గాలికి వదిలేసి ప్రతీకార రాజకీయాలు చేస్తున్న రేవంత్ రెడ్డి.. 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో చదువుతున్న వందల మంది విద్యార్థుల భవిష్యత్తుకు ఎవరు భరోసా? ఇస్తారు. మీ పరిపాలన వైఫల్యం మెడికల్ విద్యార్థులకు శాపంగా మారుతోంది. నేషనల్ మెడికల్ కౌన్సిల్ తెలంగాణ ప్రభుత్వానికి పంపిన లేఖను మీకు పంపిస్తున్నాను. ఇప్పటికైనా కళ్ళు తెరిచి 26 మెడికల్ కాలేజీల భవితవ్యాన్ని కాపాడండి. తక్షణమే మెడికల్ కళాశాలలకు కావాల్సిన నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి, ఎంతో శ్రమించి డాక్టర్ కావాలనే కలను సాకారం చేసుకునే విద్యార్థుల జీవితాలను నిలబెట్టండి' అని తెలంగాణ ప్రభుత్వాన్ని హరీష్ రావు కోరారు.

## దోమల నివారణకు ప్రతిరోజూ

# మందులు పిచికారీ చేయండి

**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి :** నగరంలోని మురుగునీటి కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని స్కావెంజర్స్ కాలనిలో పారిశుద్ధ్య పనులను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అన్నారు. అలాగే స్కావెంజర్స్ కాలనిలో డ్రైనేజీ కాలువలు, రోడ్లు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడక్కడ రోడ్లపైన ఉన్న గుంతలను పూడ్చాలని అన్నారు. మురుగునీటి కాలువల్లో చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డి.ఈ.రాజు, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# ఉచిత న్యాయసేవలు పొందండిలా!

**జగిత్యాల** అరెస్ట్,ప్రీ అరెస్ట్,రిమాండ్ సమయంలో న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని,ఆ వివరాలను తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ తెలిపారు.న్యాయ సేవాధికార సంస్థ చట్టం 1987లో 12(జీ) ప్రకారం క్రిమినల్ కేసులలో నిందితుల తరపున బెయిల్ దాఖలు,కోర్టుల్లో విచారణకు అర్హులైన వారికి న్యాయసేవాదికార సంస్థ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా ఉచితంగా న్యాయవాదులను నియమిస్తుంది

బీఎన్ఎస్ సెక్షన్ 38 ప్రకారం పోలీసుల అదుపులో ఉండి విచారణ చేసే క్రమంలో నిందితుడు న్యాయ సాయం,సలహా తీసుకునేందుకు వెసులుబాటు ఉంటుంది.న్యాయవాదిని నియమించుకునే హక్కు ఉంది.కోర్టులో విచారణ సమయంలో అర్హులైన వారికి 340 సెక్షన్ ప్రకారం ఉచిత న్యాయవాదిని నియమించేందుకు జడ్జిని అభ్యర్థించవచ్చు.ఉచిత న్యాయ సేవల కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించి ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని ప్రజల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ వివరించారు.

# వైమానిక దళంలో ఉద్యోగాలు పొందాలి

**రాయచోటి :** భారత వైమానిక దళంలో యువకులు ఉద్యోగాలు పొందాలని భారత వైమానిక దళానికి చెందిన ఉన్నతాధికారులు సందీప్ కుమార్, సురేంద్ర సింగ్ లు సూచించారు. సోమవారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల భారత వైమానిక దళం ఉద్యోగావకాశాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నుండి వచ్చిన భారత వైమానిక దళానికి చెందిన కార్పోరల్స్ శ్రీ ఎన్. సందీప్ కుమార్ మరియు శ్రీ సురేంద్ర సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వైద్య, శారీరక అర్హతలతో పాటు ప్రవేశ పరీక్షల ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో అవకాశాలు పొందవచ్చని వారు వివరించారు.ముఖ్యంగా ఎయిర్ ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్ కంబైన్డ్ డిఫెన్స్ స్కీమ్ మరియు యూనివర్సిటీ ఎంట్రీ స్కీమ్ వంటి ఎంట్రీల ద్వారా బీటెక్ విద్యార్థులకు మంచి అవకాశాలున్నాయని తెలియజేశారు.ఇంజనీరింగ్ బ్రాంచ్ లోని ఎలక్ట్రానిక్స్ మరియు మెకానికల్ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలపై వివరాలు అందజేశారు.

# టిటిడి ప్రతిష్ట మరింత పెంచేలా ఢిల్లీ ఎస్వీ కళాశాల

**- బీఆర్ నాయుడు, టిటిడి ఛైర్మెన్**



**తిరుమల :** శ్రీ వేంకటేశ్వర కళాశాల గవర్నింగ్ బాడీ ఛైర్మెన్ గా బీఆర్ నాయుడు ఎంపికటిటిడి ప్రతిష్టను మరింత పెంచేలా ఢిల్లీ శ్రీ వేంకటేశ్వర కళాశాలను రూపొందించాలని అధికారులను టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు కోరారు. తిరుపతి శ్రీ పద్మావతీ అతిథి గృహంలో టిటిడి ఈవో జె. శ్యామలరావు, గవర్నింగ్ బాడీ సభ్యులతో సోమవారం 155వ గవర్నింగ్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్వీ కళాశాల గవర్నింగ్ బాడీ ఛైర్మెన్ గా బీఆర్ నాయుడు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గవర్నింగ్ బాడీ ఛైర్మెన్ గా ఎంపికైన టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడును గవర్నింగ్ బాడీ సభ్యులు అభినందించారు.ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా టిటిడి నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర కళాశాలలో అవసరమైన మౌళిక సదుపాయాల పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు సూచించారు. ఎస్వీ కళాశాలలో తెలుగు విద్యార్థులకు అడ్మిషన్ల కోటాలో ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తరాది వైపున ఉన్నటిటిడి ఆలయాలలో, ఢిల్లీలోని ఎస్వీ కళాశాలకు ఇంజనీరింగ్ పనులు చేపట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా ఇంజనీరింగ్ ఈఈ విభాగాన్ని ఏర్పాటు చేయాలని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావుకు టిటిడి ఛైర్మెన్ సూచించారు. ఎస్వీ కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేలా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు.విద్యార్థులకు ఉపాధికి అవకాశం ఉన్న వృత్తిపరమైన కోర్సులను ప్రవేశ పెట్టాలని సూచించారు. కళాశాలలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, ఇంజనీరింగ్ మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాలం చెల్లిన భవనాల స్థానంలో భవనాల పునర్మానం, ఆడిటోరియం మరమ్మతులు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా నూతన టెక్నాలజీతో కళాశాల ప్రవేశంలో మరింత ఆకర్షణీయంగా ఉండేలా మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు. కళాశాలకు సంబంధించిన పలు అంశాలను ప్రిన్సిపాల్ డా. వర్ఘుల రవి టిటిడి ఛైర్మెన్, ఈవోల దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో ఢిల్లీలో నిర్వహించనున్న గవర్నింగ్ బాడీ సమావేశం నాటికి కళాశాల అభివృద్ధి పనులపై పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను ఛైర్మెన్ కోరారు.ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు డా. పనబాక లక్ష్మీ, ఎస్. నరేష్ కుమార్, ఎండోమెంట్ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, ఎఫ్.ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ టివి సత్యనారాయణ, టిటిడి డీఈవో వెంకట సునీల్, పలువురు గవర్నింగ్ బాడీ ప్రతినిధులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

# సాహిత్య డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం

**- యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం**

**- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్**




**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం )** మైదుకూరు నియోజకవర్గం లోని కాజీపేట మండలం సాహిత్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సాయిరాం రెడ్డి, ప్రిన్సిపల్ సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజేష్, భూమిరెడ్డి రవి కళ్యాణ్, సుధాకర్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమి రెడ్డి రవికళ్యాణ్ మాట్లాడుతూ యోగ అంటే వ్యాయామాల సాధనల సమూహార ఆధ్యాత్మిక రూపం ఆధ్యాత్మిక సాధనాలలో ఒక భాగం మోక్ష సాధనలో భాగమై ధ్యానం అంతర దృష్టి పరమానంద ప్రాప్తి లాంటి ఆధ్యాత్మిక పరమైన సాధనాలకు పునాది అని ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనాలకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుందని హఠాయోగములో భాగమై ఔషధాల వాడకాన్ని తగ్గించి దేహదారుధ్యాన్ని ముఖ వర్చస్సును విడుమడింప చేస్తుంది. యోగా పరగడుపున చేస్తే బాగుంటుంది అంటే లేవగానే ఉదయము 5 లేదా 6 ఇంటికి మిగతా సమయంలో చేసిన కనీసం గంట ముందు దాకా ఏమి తినకూడదు చేసిన తర్వాత కూడా అంత సమయం ఏమీ తినకూడదు భౌతిక వ్యాయామము లాగా డబ్బులు కట్టి పెట్రోల్ తో ఎక్కడికి వెళ్ళనవసరం లేదు ఇంట్లోనే చలి అయిన ఎండైనా వర్షం అయినా ఆచరించవచ్చు అన్ని రకాల వ్యాధులకు అధిక బరువుకు మానసిక బలమునకు అవసరమైన ముందు జాగ్రత్త యోగ ఆసనంయోగ ద్వారా ప్రతి వ్యక్తులు సృజనాత్మకత నైపుణ్యత పెంపొందించుకోవచ్చునని అనారోగ్యాన్ని దూరం చేసే శక్తి యోగాకు మాత్రమే ఉందని సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలంటే నిరంతర యోగ వ్యాయామం తప్పనిసరి అని మానసిక రోగాలు ఒత్తిడి టాబ్లెట్లు మందులతో నయం కానీ దీర్ఘ కాలిక రోగాలు యోగ ఆసనాలు వ్యాయామం ద్వారా త్వరగా నయమవుతున్నాయని తెలిపారు. జూన్ 21 జరగబోయే ప్రపంచ యోగ దినోత్సవం రోజున యోగ కార్యక్రమ ప్రదర్శన ద్వారా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నవీన్ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా ఉంటా.. ఆదుకుంటా

**- మనోధైర్యం, ఆత్మ నిబ్బరం మీ గమ్యం కావాలి.**

**- మీ సంకల్పానికి చేతులెత్తి మొక్కాలి**

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రూ.4 కోట్లతో ఉపకరణాలు**

**- రూ.86 లక్షల కృత్రిమ ఉపకరణాల పంపిణీ చేసిన మంత్రి సుభాష్**

**రామచంద్రపురం, జూన్ 16:** ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులకు అండగా ఉండి ఆదుకుంటామని, మీరు మనో ధైర్యంతో, ఆత్మ నిబ్బరంతో ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలింకో) ద్వారా ఏర్పాటుచేసిన కృత్రిమ ఉపకరణాలను మంత్రి సుభాష్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని సకలాంగులు మాదిరిగా సమాజంలో ఉన్నతంగా ఎదగాలని మంత్రి సుభాష్ విభిన్న ప్రతిభావం తులైన దివ్యాంగులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనియోజకవర్గ పరిధిలో సుమారుగా రూ. 86 లక్షలతో 290 మంది దివ్యాంగులకు 554 కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆలింకో భారత ప్రభుత్వంలోని సామాజిక న్యాయం,సాధికారతమంత్రిత్వ శాఖలోని దివ్యాంగుల సాధికారత సంక్షేమం కోసం పనిచే స్తుందన్నారు. కృత్రిమ అవయవాలు ఉపకరణాలు వాటి భాగాల లభ్యత, వినియోగం, సరఫరా పంపిణీని ప్రోత్సహిస్తుం దన్నారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్,దృష్టిలోపం, వినికిడి లోపం, మేధో వైకల్యం గల వికలాంగుల ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాలు వ్యక్తిగత రక్షణ కిట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. వికలాంగుల రక్షణ సిబ్బంది, ఆసుపత్రులు ఇతర సంక్షేమ సంస్థలకుచేయూతనంది స్తుందన్నారు పిల్లలు, మహిళలు, వృద్ధులు మరియు వికలాంగు లకుతగిన శిక్షణ కార్యక్ర మాలను నిర్వహిస్తుందన్నారు. గత సంవత్సరం నవంబర్ 4 వ తేదీన నియోజకవర్గ పరిధిలో ఆలింకో సంస్థదివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వికలాంగత్వ లోపాలను శాస్త్రీయ పరంగా గుర్తించి అర్హులైన వారికి కృత్రిమ అవయవాలు పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు. అదేవి ధంగా కృత్రిమ అవయవా ల పంపిణీకై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రూ. 4 కోట్లు సంస్థ కేటాయించిందని దీనిలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గానికి రూ.86 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటర్ మోటార్ సైకిల్లు 68, ట్రై సైకిళ్లు 41, వీల్ చైర్లు 62, నడక కర్రలు 30, మందికి, అత్యధిక డిజిటల్ వినికిడి యంత్రాలు బ్యాటరీలతో సహా 22 మందికి ఉచితంగా ఆయన సంస్థ తరుపున పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమం లో ఆలింకో సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్, పి ఓ రవి శంకర్, శివాసిస్ పట్నాయక్, జిల్లా పరిషత్ సీఈవో వి వి వి ఎస్ లక్ష్మణరావు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,మున్సిపల్ చైర్ పర్సన్ రాదంశెట్టి శ్రీదేవి, ఎంపీపీ, ఎంపీడీవోలు పద్మజ్యోతి, రాంబాబు, శ్రీనివాస్, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు

# అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- ప్రజావాణి లో ఫిర్యాదులు 59 - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**జగిత్యాల :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 59 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ జిల్లాఅధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న జగిత్యాలలో

# టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలు

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆహ్వానించిన నేతలు**



**జగిత్యాల :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా 3 వ మహాసభలు ఈనెల 18న జరుగనున్నాయని జగిత్యాల జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ మేరకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని జగిత్యాలలోని ఆయన నివాసంలో నాయకులు సోమవారం కలిసి మహాసభలో పాల్గొనాలని ఆహ్వానపత్రికను అందించారు.రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తో పాటు ఇతర రాష్ట్ర బాధ్యులు, జగిత్యాల జిల్లాలోని సభ్యులు పాల్గొంటారని వారు జీవన్ రెడ్డి కీ వివరించారు.అలాగే ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు తాటిపర్తి విజయలక్ష్మి, గిరి నాగభూషణం, భోగ శ్రావణి, ఆడువాల జ్యోతిలనుమహాసభలకు ఆహ్వానిస్తామని టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పేర్కొన్నారు.దేవిశ్రీ గార్డెన్లో బుధవారం ఉదయం 11 గంటలకు మహాసభ ప్రారంభమవుతుందని ప్రాథమిక సభ్యులు సకాలంలో హాజరు కావాలని జిల్లాపూర్వ అధ్యక్షులు ఎన్. జైపాల్, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు ధ్యావర సంజీవ రాజు, ఎన్నం కిషన్ రెడ్డి, ఆముద లింగారెడ్డి, రేణికుంట శ్రీనివాస్, రాగం రమేష్ లు కోరారు.

## మేడిపల్లి సత్యం కు మంత్రి పదవి రావాలని

# నర్సింగం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**- నియోజకవర్గ ప్రజలకోసం అహర్నిశలు పోరాడిన నాయకుడికి మంత్రి పదవి కేటాయించాలి**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు : వారాల నర్సింగం**






బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం “జనం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడికి... ఇప్పుడు ప్రజల ఆశీస్సులతో మంత్రి పదవి రావాల్సిందే!” ఇదే నినాదంతో చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండలంలోని మల్లాపూర్,మాన్వాడ,కొత్తపేట, రేగులపల్లి గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,మహిళా సంఘాల నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల నర్సింగం నేతృత్వంలో మల్లాపూర్ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో భక్తిపూర్వకంగా చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కు మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నేత కాదు- ఉద్యమయోధుడు

గత 10 సంవత్సరాలుగా కేసీఆర్ కుటుంబ పాలనకు ఎదురు నిలబడిన మేడిపల్లి సత్యం,అక్రమ కేసులు, దౌర్జన్యాలు ఎదుర్కొన్నా ఎక్కడా వెనక్కి తగ్గలేదు. పార్టీ గెలుపు కోసం చొప్పదండిలో అహర్నిశలు శ్రమించిన ఈ నేత... ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. పార్టీలో విరళంగా కనిపించే ప్రజానేతగా ఆయనకు పేరు వచ్చింది.

### - సేవే ఆయన ధ్యేయం

ఎమ్మెల్యే సత్యం తన తొలి జీతాన్ని ప్రభుత్వ హాస్టల్‌కు విరాళంగా ఇచ్చారు.

**- బడి బాట కార్యక్రమానికి తన ప్రచార వాహనాన్ని ఇచ్చారు.**

**- నియోజకవర్గంలోని పేదలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు.**

**- ప్రజల సమస్యలను స్వయంగా పర్యటించి పరిష్కరిస్తున్నారు**

**- పార్టీకి నమ్మకమైన సైనికుడికి, మంత్రి పదవి న్యాయమే!**

ఈ సందర్భంగా వారాల నర్సింగం మాట్లాడుతూ ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అభివృద్ధికి పెద్దగా కన్పించకపోయినా... మా మేడిపల్లి సత్యం ప్రతి గ్రామంలో ఉన్నారు. జనం గుండెల్లో ఉన్నారు. అలాంటి నాయకుడికి మంత్రిపదవి రావడం వంటిది %-% అది గౌరవం కాదు, ప్రజల ప్రభల తీర్పు” అని అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో మాన్వాడ,మల్లాపూర్, కొత్తపేట,రేగులపల్లి గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పాల్గొని వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్. కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి. కార్యక్రమంలో పాల్గొని ప్రజా వినతులను స్వీకరించారు.ప్రజావాణికి వచ్చే ప్రజా వినుతులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సూచించారు.ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిజమైన లబ్ధిదారులను గుర్తించి పథకాల ఫలాలను అందించేందుకు కృషి చేయాలి అన్నారు.ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, గృహ జ్యోతి, లాంటి పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు అందరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## జిల్లా అభివృద్ధికి అందరం కలిసి

# పని చేయాలి



**సిద్దిపేట** జిల్లా అభివృద్ధికి అందరం కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారానికి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి 98 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులనిద్దేశించి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని అన్నారు. వివిధ శాఖల వారీగా మే 31 వరకు ఉన్న ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల వివరాలను తెలియజేస్తూ రేపు సాయంత్రం లోగా ఆయా పెండింగ్ దరఖాస్తుల వివరాలను. పెండింగ్ కు గల కారణాలను తెలియజేయాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల డిస్పోజల్ వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ప్రారంభానికి ముందు 9:30 గంటలకు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార వివరాలపై జిల్లా అధికారులతో సమీక్షిస్తానని క్రితం వారం ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పూర్తి రిపోర్టుతో జిల్లా అధికారులు హాజరు కావాలని అన్నారు. అత్యవసర పరిస్థితి ఉంటే మాత్రమే ప్రజావాణి రోజు జిల్లా అధికారులకు సెలవు మంజూరు చేస్తానని, జిల్లా అధికారులు తప్పకుండా తన అనుమతి లేకుండా సెలవు పెట్టరాదని అన్నారు. జిల్లాలో ప్రతి ఒక్క ప్రభుత్వశాఖ కార్యక్రమాల ప్రగతిపై ప్రతినెల 2 సార్లు చొప్పున 15 రోజులకు ఒకసారి ప్రతిరోజు కొన్ని శాఖల చొప్పున ప్రతి శాఖను నెలలో రెండు సార్లు సమీక్షిస్తారు. సమీక్ష నిర్వహిస్తానని ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారులు అందరూ ఆ సమీక్షలో పూర్తి నివేదికలతో హాజరుకావాలని అన్నారు. ఈనెల 21న జిల్లా కేంద్రంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో జిల్లా అధికారులందరూ తప్పక పాల్గొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, విధిశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఈసారి అసెంబ్లీ ఎన్నికలు ఆలస్యం.. ఎందుకంటే.?

## - ’ఒకే దేశం, ఒకే ఎన్నిక’ అమలుకు కేంద్రం కసరత్తు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ అమలు చేయడానికి కసరత్తు చేస్తోంది. పార్లమెంటుతోపాటు అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేలా చర్యలు చేపడుతోంది. ఈ వ్యూహంలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2029లో జరగనున్న లోక్సభ ఎన్నికలతో కలిసి నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మార్పు దేశీయ రాజకీయాలను, విధాన నిర్ణయాలను, ఎన్నికల ప్రక్రియను గణనీయంగా ప్రభావితం చేయవచ్చు. ‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ వ్యూహం దేశంలోని అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించడానికి లక్ష్యం పెట్టుకుంది కేంద్రం. ఇది ఎన్నికల ఖర్చులను తగ్గించి, ప్రభుత్వాలపై ఎన్నికల భారాన్ని తగ్గించడానికి ఉద్దేశించబడింది. ఈ వ్యూహం పార్లమెంటు ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలను కలిపి నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ ప్రక్రియను రెండు దశల్లో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది, ఇది 2029 మరియు 2034లో జరగనున్న లోక్సభ ఎన్నికలతో కలిపి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించడానికి లక్ష్యం పెట్టుకుంది.

### - రెండు దశల వ్యూహం

కేంద్ర ప్రభుత్వం ఈ వ్యూహాన్ని రెండు దశల్లో అమలు చేయాలని భావిస్తోంది, ఇది ప్రక్రియను సులభతరం చేస్తుంది. మొదటి దశలో, 2029లో జరగనున్న లోక్సభ ఎన్నికలతో కలిసి దాదాపు సగం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని ప్రణాళిక. ఇందులో తెలంగాణ కూడా ఉండవచ్చు. రెండవ దశలో, 2034లో జరగనున్న లోక్సభ ఎన్నికలతో మిగతా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను కలిపి నిర్వహించాలని యోచిస్తోంది. ఈ విధానం ప్రస్తుతం రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల షెడ్యూల్ను బట్టి రూపొందించబడింది, ఇది ప్రతి రాష్ట్రంలోనూ విభిన్నమైనది.

### - తెలంగాణలోని గత ఎన్నికలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 2014లో జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికలు లోక్సభ ఎన్నికలతో కలిసి నిర్వహించబడ్డాయి. అయితే, 2018లో, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు లోక్సభ ఎన్నికలతో కలిపి నిర్వహించలేదు. 2018లో, కేసీఆర్ ప్రభుత్వం లోక్సభ ఎన్నికలకు సుమారు ఐదు నెలల ముందుగా అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించింది, ఇది పార్టీకి ప్రయోజనం చేకూర్చేందుకు వ్యూహాత్మకంగా తీసుకున్న నిర్ణయంగా పరిగణించబడింది. 2023లో కూడా ఇదే ప్రక్రియ అనుసరించబడింది. ఈ నేపథ్యంలో, 2029లో లోక్సభతో కలిపి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం తెలంగాణలో రాజకీయ ఉద్రిక్తతలను పెంచవచ్చు.

### - రెండు దశల వ్యూహం వెనుక కారణాలు..

పార్లమెంటు ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం సులభం కాదు, ఎందుకంటే ప్రస్తుతం రాష్ట్రాల్లో ఎన్నికలు విభిన్న సమయాల్లో జరుగుతున్నాయి. ఉదాహరణకు, 2024 లోక్సభ ఎన్నికలతో కలిసి కేవలం నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు (ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం) మాత్రమే నిర్వహించబడ్డాయి. మిగతా రాష్ట్రాల్లో ఎన్నికలు మూడేళ్ల ముందు, ఏడాది ముందు, లేదా ఏడాది తర్వాత జరిగాయి. ఈ విభిన్న షెడ్యూల్ను ఒకే సమయానికి తీసుకురావడం కోసం, కేంద్ర ప్రభుత్వం రెండు దశల వ్యూహాన్ని అనుసరించాలని భావిస్తోంది. ఇది 2029లో జరగనున్న లోక్సభ ఎన్నికలతో కలిసి కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను, 2034లో మిగతా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించడానికి అనుమతిస్తుంది.




### - జాయింట్ పార్లమెంటరీ కమిటీ పర్యటనలు

‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ వ్యూహాన్ని అమలు చేయడానికి సంబంధించిన 128వ రాజ్యాంగ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, జనసేన, వైసీపీ, ఇతర పార్టీల ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో పర్యటించి, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, మాజీ న్యాయమూర్తుల అభిప్రాయాలను సేకరించింది. ఈ పర్యటనలు ఎన్నికల ప్రక్రియపై ఉన్న ప్రభావాలను, సవాళ్లను, ప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి.

‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ వ్యూహం భారత ఎన్నికల ప్రక్రియలో ఒక పెద్ద మార్పును తీసుకురావచ్చు. తెలంగాణలో 2029లో లోక్సభతో కలిపి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం ఈ మార్పు మొదటి అడుగుగా కనిపిస్తోంది. అయితే, ఈ వ్యూహం అమలు చేయడానికి ఉన్న సవాళ్లను పరిష్కరించడం ముఖ్యం. ఈ మార్పు ద్వారా ఎన్నికల ప్రక్రియను సులభతరం చేయడం, ఖర్చులను తగ్గించడం, ప్రజాస్వామ్య ప్రక్రియలను బలోపేతం చేయడం కావచ్చు.

## జిల్లా కలెక్టర్ని కలిసిన

# ఎమ్మెల్యే శ్రీ గణేష్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హరిచందనని కలెక్టర్ కార్యాలయంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.అలాగే నూతనంగా నియమితులైన రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడా,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కూడా నిన్న సచివాలయంలోని మంత్రి ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే,మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.సికింద్రాబాద్కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించాల్సిందిగా ఎమ్మెల్యే కోరినట్లు సమాచారం.

## మన్నవరానికి బిజెపి తెదేపా గ్రహణం




**శ్రీకాళహస్తి** మన్నవరంలో ఎన్టిపిసి బెల్ సంయుక్తంగా నిర్మింప తలపెట్టిన ఎన్బిపిపిఎల్ విద్యుత్ ఉపకరణాల తయారీ ప్రాజెక్టు భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీల కుట్ర కారణంగానే మద్యం తరంగా ఆగిపోయిందని తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ అన్నారు. శ్రీకాళహస్తిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో 20వేల మందికి పైగా ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మన్నవరం సమీపంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారం లోకి రాగానే ప్రాజెక్టులో ఉత్పత్తులను ఆపేయడంతోపాటు తదుపరి నిర్మాణాలను పూర్తిగా ఆపేసినట్లు పేర్కొన్నారు. దీంతో శ్రీకాళహస్తి ప్రాంతంలోని నిరుద్యోగులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమిలో బిజెపి భాగస్వాములుగా ఉన్నందున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ప్రాజెక్ట్ చూడాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో తాత్కాలిక ప్రజాప్రతిన పనిచేస్తున్న ఉద్యోగ గ్రంథాన్ని పెర్మనెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## బిఎస్ఎన్ఎల్ చౌకైన రీఛార్జ్ ప్లాన్..

### రోజుకు 2జీబీ డేటా, 80 రోజుల వ్యాలిడిటీ..




**హైదరాబాద్** ;ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోటీ పడటానికి ప్రభుత్వ టెలికాం సంస్థ ఒకదాని తర్వాత ఒకటి చౌకైన, ఎక్కువ ప్రయోజనాలతో కూడిన ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలోనే కంపెనీ ఇప్పుడు మరో కొత్త ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ లో కాలింగ్, డేటా ప్రయోజనాలు ఉంటాయి. అంతేకాకుండా దాదాపు 80 రోజుల దీర్ఘకాల చెల్లుబాటుతో వస్తుంది. ఇప్పుడు ఈ బిఎస్ఎన్ఎల్ ప్లాన్ గురించి పూర్తిగా చూద్దాం.బిఎస్ఎన్ఎల్ కంపెనీ రూ. 485 ప్లాన్‌ను తీసుకొచ్చింది.ఈ ప్లాన్ లో ప్రతిరోజూ 2ఉః హై-స్పీడ్ డేటాను పొందొచ్చు. అంతేకాకుండా ఈ ప్లాన్ అపరిమిత కాలింగ్ సౌకర్యాన్ని కూడా అందిస్తోంది. అంటే రోజంతా కావలసినంత మాట్లాడవచ్చు. దీనితో పాటు బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ 100 ఉచిత ఎస్ఎంఎస్‌లను కూడా అందిస్తోంది. అంటే.. డేటా, కాలింగ్‌తో పాటు సాధారణ ఎస్ఎంఎస్‌లను కూడా పంపవచ్చు.ఈ బిఎస్ఎన్ఎల్ ప్లాన్ ఎక్కువ డేటాను ఉపయోగించేవారికి, రీఛార్జ్ ప్లాన్ చేసుకోవడానికి బడ్జెట్ దాదాపు రూ. 500 మాత్రమే ఉంటె ఈ ప్లాన్ ఉత్తమ ఎంపిక కావచ్చు. ప్రైవేట్ టెలికాం కంపెనీల ప్లాన్‌లో ఈ ప్రయోజనాలన్నింటినీ కోరుకుంటే కనీసం రూ. 600 ఖర్చు చేయాల్సి ఉంటుంది.

## మంత్రి హోదాలో తొలిసారిగా రాజన్న ను దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి, విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి, విప్ ఆదికి సంప్రదాయబద్ధంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి,విప్ స్వామివారికి కోడెమొక్కులు చెల్లించుకొని ప్రత్యేక అభిషేక సేవలో పాల్గొన్నారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. ఆలయ ఇంచార్జి ఈఓ రాధాబాయి వారిద్దరికి శేష వస్త్రాలు,లడ్డూ ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ,
"రాజన్న స్వామివారి ఆశీస్సులతోనే మన ప్రభుత్వానికి శుభప్రారంభం లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వంగా పూర్తిగా కట్టుబడి ఉన్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమాన్ని ప్రతి ఇంటికి చేర్చే విధంగా పని చేస్తున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తీసుకురానున్నామని మంత్రి పేర్కొన్నారు.

## కేటీఆర్‌కి సంఘీభావంగా తెలంగాణ భవన్ చేరిన చల్మెడ బృందం

- కేటీఆర్ పై అక్రమ కేసులు నమోదు
- విచారణ పేరుతో ప్రతిపక్ష నేతలపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు
- బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి
- చల్మెడ లక్ష్మీ నరసింహారావు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ఏసీబీ విచారణకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) కు సంఘీభావం తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌ను సందర్శించారు. వేములవాడ పట్టణం సహా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, "కేటీఆర్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే అక్రమంగా కేసులు పెట్టిందని,ఏసీబీ విచారణ పేరుతో ప్రతిపక్ష నాయకులపై వేధింపులు కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. విచారణ సందర్భంగా తెలంగాణ భవన్ వద్ద భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేరడంతో అక్కడ ఉద్వేగభరిత వాతావరణం నెలకొంది. నాయకత్వానికి అండగా నిలిచే సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని చల్మెడ పిలుపునిచ్చారు.

## కోరుట్ల లో జరిగిన విద్యుత్ ప్రమాదం పై పూర్తి విచారణ చేపట్టాలి

మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు



మెట్టుపల్లి (ప్రశ్న న్యూస్) కోరుట్ల పట్టణంలో జరిగిన విద్యుత్ ఘాతం పై పూర్తి విచారణ చేపట్టాలని మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. డాక్టర్ రఘు మాట్లాడుతూ కోరుట్ల పట్టణం మెట్ పల్లి రోడ్ లో గల బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం విగ్రహాలను ఒక చోట నుంచి మరొక చోటికి తరలిస్తుండగా 33 కెవి విద్యుత్ వైర్లు తాకడంతో ప్రమాదం సంభవించగా విద్యుత్ ఘాతం తగిలి మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించడం కాకుండా విద్యుత్ ఘాతం ఏ విధంగా జరిగింది అనేది పూర్తిగా విచారణ చేసి మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు డిమాండ్ చేశారు.

# మోదీ పాలనలో దేశం అభివృద్ధి బాటలో దూసుకెళ్తుంది

- మోదీ పాలన-రైతుకు రక్షణ-మహిళలకు గుర్తింపు
- రాజన్న ఆలయానికి త్వరలో కేంద్రం నిధులు
- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- తిప్పాపురంలో వికసిత భారత్ సంకల్ప సభ





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ భారతీయ జనతా పార్టీ పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం తిప్పాపురంలో వికసిత భారత్ సంకల్ప సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు.రైతాంగ సంక్షేమం, డిజిటల్ భారత్,అభ్యుదయ భారత నిర్మాణంలో కేంద్రం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రసాద్ పథకం ద్వారా త్వరలో రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు కాబోతున్నాయని తెలిపారు. అదేవిధంగా "ఆపరేషన్ సింధూర్" ద్వారా మహిళల సేవా దృక్పథాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని కొనియాడారు.సభకు ముఖ్య అతిథిగా హాజరైన మార్త సత్తయ్య మాట్లాడుతూ, మోదీ పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందుతున్నాయన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడి పాత్ర ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజన్న సన్నిధిలో అభివృద్ధికి పునాది

## - వేములవాడలో ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్

వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణ అభివృద్ధికి నూతన దిశగా అడుగులు పడుతున్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆయన సోమవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ, రాజన్న ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని పట్టణాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

**- వెడల్పు రోడ్లకు శుభారంభం**

గత ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న 80 అడుగుల రోడ్డు విస్తరణ పనులు పట్టణంలో ప్రారంభమయ్యాయని, ఇందులో భూములు కోల్పోయిన వారందరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు. దుకాణదారులు, స్థానికులకు ఇబ్బంది లేకుండా పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు.

**- వివిధ పనులకు భారీ నిధుల కేటాయింపు**

**- ఆలయ విస్తరణకు రూ.76 కోట్లు**

**- రోడ్డు పనులకు రూ.47 కోట్లు**

**- అన్నసత్ర నిర్మాణానికి రూ.35 కోట్లు**

మొత్తం రూ.158 కోట్ల పనులకు గత నవంబర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎనిమిది మంత్రుల సమక్షంలో శంకుస్థాపన జరిగిందని గుర్తు చేశారు. 2024-25లో రూ.50 కోట్లు, 2025-26 బడ్జెట్‌లో మరో రూ.100 కోట్లు కేటాయించారని వెల్లడించారు.

**- శృంగేరి పీఠ సూచనలతో ఆలయ విస్తరణ**

రాజన్న ఆలయాన్ని నాలుగు ఎకరాల్లో విస్తరించేందుకు శృంగేరి పీఠాన్ని నాలుగు సార్లు కలిసి వారి సూచనలు తీసుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో రాజన్న ఆలయం ఆధ్యాత్మిక కేంద్రమయ్యేలా రూపొందిస్తున్నామని వివరించారు.

**- కేసీఆర్ పై విమర్శలు**

"నా లగ్గం ఇక్కడే అయింది అని చెప్పిన కేసీఆర్ ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. వాస్తవ అభివృద్ధికి బదులు వీడియోలతోనే ప్రజలను మభ్యపెట్టారు," అని విమర్శించారు.

**- రాజన్న సన్నిధి నుండి అభివృద్ధి పయనం షురూ**



వేములవాడ పట్టణ జనాభా పెరుగుతుండటంతో అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఇచ్చిన మాటలకు నేడు నిజమైన రూపం దాలుస్తోందని విప్ ఆది అన్నారు."వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. ప్రజలకు ఉపయోగపడే పని చేయడమే లక్ష్యం," అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# వాస్తు పేరుతో డివిజన్ని దోస్తుంది ఎవరు : తిరుపతి.

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గానికి తూర్పు ఉత్తర వాస్తు ఉండడం వల్ల ఓల్డ్ బోయిన్ పల్లి నా గెలుపుకు పెద్ద పీఠం వేసిందని పలు సందర్భాల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు తెలిపిన విషయం విదితమే. కానీ వాస్తు పేరుతో డివిజన్ కార్పొరేటర్, నియోజకవర్గం ఎమ్మెల్యే ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ని గాలికి వదిలేశారని నిన్న బోయిన్ పల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆరోపించారు.. ఏనుగుల తిరిపతి.రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని పదే పదే డబ్బాలు కొట్టుకుంటున్నారు.ఇక మరో అడుగు ముందుకేసి ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ను గోల్డ్ బోయిన్ పల్లిగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన గత పాలకుల మాటలకే పరిమితం అయ్యారని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ భాజపా నాయకుడు ఏనుగుల తిరుపతి యాదవ్ విమర్శనాస్త్రాలు సంధించారు. మోడల్ మార్కెట్ నిర్వహణ అంశంపై జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ను కలిసినట్లు పది రోజుల్లోగా అంశంపై స్పష్టత రానున్నట్లు తెలిపారు. టెండర్ వేసినప్పటికీ ఎవరూ రాకపోవడం మూలంగానే మోడల్ మార్కెట్ మూలన పడిందని కమీషనర్ చెప్పారని అన్నారు.గత పదిహేను సంవత్సరాలుగా ఓల్డ్ బోయిన్ పల్లిలో మౌలిక సదుపాయాలు కూడా సరిగా కల్పించకుండా ప్రజలను గాలికి వదిలేసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ సమస్యల నిలయంగా మారిందని దీనికి గత పాలకులు,స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ లే కారకులని ఆవేదన వ్యక్తంచేశారు.మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఎంపీ నిధుల ద్వారా డివిజన్ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుమని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మార్చలేని దుస్థితిలో గత ప్రభుత్వాలు స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఉన్నారని దుయ్యబట్టారు.డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ వీధి దీపాలు రహదారుల నిర్వహణలో సైతం విఫలమయ్యారని ఆరోపించారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సరిగా నిర్వహించలేని అసమర్థ స్థితిలో ఆయన ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక వైద్య కేంద్రంలో పేద ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితి నెలకొందని అన్నారు.జిహెచ్ఎంసికి ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ నుంచి 25 కోట్ల వార్షిక రాబడి ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యం అని అన్నారు.డబ్బు దాహంతో భూకబ్జాలకు పాల్పడుతూ సెటిల్మెంట్ పేరుతో డివిజన్లో అరాచక పాలన సాగిస్తున్నారని దీనికి చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. మోడల్ వ్యవసాయ మార్కెట్ కట్టినప్పటికీ దాన్ని వినియోగించకుండా నిరుపయోగంగా మార్చారని అన్నారు.డివిజన్ లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించే నాథుడే కరువయ్యాడని అన్నారు. గతంలో సరైన ప్రతిపక్ష నాయకులు లేకపోవడంతో బిఆర్ఎస్ నేతలు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి డివిజన్ ను భ్రష్టు పట్టించారని తెలిపారు. ఇప్పటి నుండి డివిజన్ లో అన్ని విధాల ప్రజా



సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని బిజెపి నేత ఏనుగుల తిరుపతి పేర్కొన్నారు.అలాగే మొన్నీమధ్య ఎంపీ ఈటెల రాజేందర్ సూచనలు మేరకు విద్యుత్ అధికారులు జయశంకర్ నగర్, హరిజన బస్తీలో పద్దెనిమిది విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసిన విషయం అందరికి తెలిసిందే! ఇలా వరుసగా డివిజన్ లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.మరో విషయం ఏమిటంటే స్థానిక ప్రజలు రేపు రాబోయే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్,మక్కల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా "పరమ పదోత్సవం" కార్యక్రమం

## - ఆలయ పూజారి : రాచకొండ బాణాచార్యులు కిరణ్ కుమార్ ఆచార్యులు

వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో సోమవారం "అధ్యాయన ఉత్సవాలు"లో భాగంగా సోమవారం "పరమ పదోత్సవం" కార్యక్రమాన్ని మహిళలు అధికసంఖ్యలో పాల్గొని, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రాచకొండ బాణాచార్యులు కిరణ్ కుమార్ ఆచార్యులు మాట్లాడుతూ, జూన్ 14న ప్రారంభమైన అధ్యాయన ఉత్సవాల్లో భాగంగా సోమవారం పరమ పదోత్సవం నిర్వహించామని తెలిపారు. అదే విధంగా, మంగళవారం శ్రీకృష్ణుని కళ్యాణోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు వెల్లడించారు. ఈ పూజావిధుల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆయన కోరారు.





# ఈ ఏడాదిలో జాన్వీ పెళ్లి..
## లేకుంటే అప్పటివరకూ ఆగాల్సిందే..?

అతిలోక సుందరి శ్రీదేవి కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన జాన్వీ కాపూర్ (%ఝుఅష్ట్రజఱ ఖుజూశీశీ%) ఆ తర్వాత తనకంటే గుర్తింపును సంపాదించుకుంది. బాలీవుడ్ మంచి సక్సెస్ సాధించిన జాన్వీ తెలుగులో 'దేవర' సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఆమె వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. అయితే ఓ జ్యోతిష్యుడు జాన్వీ వివాహం గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు.. ఆమెకు ఈ ఏడాది వివాహం జరుగుతుందని పేర్కొన్నారు.సిద్ధార్థ్ కన్నన్ అనే యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన జ్యోతిష్యుడు సుశీల్ కుమార్.. 2026 కల్లా జాన్వీ కెరీర్ పరంగా మంచి పొజిషన్‌కు వెళ్తుందని తెలిపారు. ఇకపోతే.. ఈ ఏడాది జాన్వీ వివాహం జరుగుతుందని.. లేని పక్షంలో ఆమెకు 33 సంవత్సరాలు వచ్చే వరకూ ఎదురుచూడాల్సిందే అని కామెంట్ చేశారు. ఓ వైపు ఆమె వైవాహిక జీవితం బాగుంటుదని చెబుతూనే.. గ్రహాల వల్ల కొన్ని ఇబ్బందులు కూడా ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం సుశీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రెబల్ వైబ్ స్టార్ట్.. 'రాజాసాబ్' టీజర్ వచ్చేసింది



రెబల్ స్టార్ ప్రభాస్ తొలిసారి నటిస్తున్న రొమాంటిక్ హర్రర్ కామెడీ సినిమా 'రాజాసాబ్'. డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. కొద్దిసేపటిక్రితమే ఈ మూవీ టీజర్ ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మారుతి తోపాటు మేకర్స్ ప్రసాద్ ఐమాక్స్ వద్ద సందడి చేశారు. థియేటర్ వద్ద ప్రభాస్ భారీ కటౌట్ ఏర్పాటు చేశారు. ఈ టీజర్ చూసేందుకు భారీగా అభిమానులు ఐమాక్స్ వద్దకు చేరుకున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. తొలిసారి ప్రభాస్.. హారర్ కామెడీ చేస్తుండటంతో ఫ్యాన్స్ తోపాటు సనీ ప్రేక్షకులు 'రాజాసాబ్'పై ఆసక్తిగా ఉన్నారు. ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

# షూటింగ్‌లో పడవ బోల్తా..
## కాంతార టీంకు నోటీసులు..





కన్నడ స్టార్ హీరో కమ్ డైరెక్టర్ రిషబ్ శెట్టి నటిస్తున్న సినిమా కాంతార చాప్టర్ 1. ఈ చిత్రానికి స్వయంగా రిషబ్ శెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీపై ఇప్పటికే మంచి హైప్ నెలకొంది. ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా ఈ మూవీ టీంలో వరుస విషాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఈ మూవీలో నటిస్తోన్న ముగ్గురు నటులు చనిపోయారు. అలాగే ఇటీవలే చిత్రయూనిట్ పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుంది. కాంతార చాప్టర్ 1.. దక్షిణాది సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా ఇది. కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. అయితే ఇటీవలే ఈమూవీ షూటింగ్ జరుగుతున్న పడవ బోల్తా పడింది. కానీ అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని చిత్రయూనిట్ తెలిపింది. పడవ బోల్తా పడినప్పుడు అందులో రిషబ్ శెట్టితోపాటు దాదాపు 31 మంది నటీనటులు ఉన్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే వారంతా ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారట. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా యంత్రాంగం చిత్రయూనిట్ కు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.శివమొగ్గ జిల్లాలోని మణి రిజర్వాయర్ సమీపంలో నిన్న సాయంత్రం షూటింగ్ జరుగుతుండగా పడవ బోల్తా పడిందని సమాచారం. ఆ సమయంలో పడవలో దాదాపు 32 మంది ఉన్నారట. ప్రమాదం జరిగిన వెంటనే వారంత ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. కొందరు స్వల్పంగా గాయపడడంతో వారికి శికారిపురలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై స్పందిస్తూ చిత్ర నిర్మాణ సంస్థ హొంబాలే ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఆదర్శ్ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని, అలాగే తాము అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఇక ఇప్పుడు ఇదే విషయాన్ని తీవ్రంగా పరిగణించిన శివమొగ్గ జిల్లా మేజిస్ట్రేట్ చిత్ర బృందం షూటింగ్‌కు అవసరమైన అన్ని అనుమతులు తీసుకున్నారా ? షూటింగ్ సమయంలో అవసరమైన భద్రతా జాగ్రత్తలు తీసుకున్నారా ? అనే విషయాలపై తనిఖీ చేయనున్నట్లు తెలిపారు.

# ఇది కేవలం శేఖర్ కమ్ముల సినిమా..



నవతెలంగాణ-హైదరాబాద్ : ధనుష్ తో పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు నాగర్జున. ధనుష్ తో కలిసి నాగర్జున నటించిన చిత్రం 'కుబేర' ప్రీ రీలిజ్ ఈవేంట్ హైదరాబాద్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్జున మాట్లాడుతూ.. దనుష్ నటన అద్భుతం. ఆయన సెట్స్ లోకి వచ్చాక ఎలాంటి గెటప్ వేయడానికైనా వెనకాడరు. ఈజీగా గెటప్ లోకి మారిపోతారు. ఆయనతో పనిచేయడం అస్సలు మర్చిపోలేను. కుబేర గురించి మాట్లాడాలంటే శేఖర్ కమ్ముల గారే నాకు గుర్తుకు వస్తారు. ఇది నా సినిమా కాదు.. ధనుష్ మూవీ కాదు. రష్మిక మూవీ కాదు. ఇది కేవలం శేఖర్ కమ్ముల గారి సినిమా మాత్రమే. ఆయన కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి చేసిన మూవీ ఇది.నన్ను కూడా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు తెచ్చాడు. మాయా బజార్ సినిమాలో కేవీ రెడ్డి గారే హీరో. ఈ కుబేరలో కూడా శేఖర్ హీరో. మేం రొటీన్ సినిమాల నుంచి బయటపడి కుబేర చేశాం. ఇది నాకు అద్భుతమైన అనుభవం ఇచ్చింది. డీఎస్పీ దీనికి మరో బలం. పాటలు విన్నాక పూనకం వచ్చింది. నేను గీతాంజలి నుంచి ఇలాగే ఉన్నాను. తోట తరణి గారు అలాగే ఉన్నారు. మూవీని చూసి ఎంజాయ్ చేయండి. రష్మికతో పనిచేయడం సంతోషంగా ఉంది అంటూ చెప్పుకొచ్చాడు. హైదరాబాద్ లో తాగి నడిపితే పట్టుకుంటారు. కాబట్టి జాగ్రత్తగా వెళ్లి మీ నాన్నకు దండం పెట్టుకోండి' అంటూ చెప్పాడు.

# భూ అంటే భూతం..



నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ప్రస్టేజియస్ మాస్ ఎంటైర్టైనర్ 'తమ్ముడు'. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రధారులు. జూలై 4న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఆదివారం ఈ సినిమా ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'భూ అంటే భూతం..' అంటూ సాగే ఈ పాటను ఈ నెల 17న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయబోతున్నట్టు ఆదివారం ఓ ప్రకటన ద్వారా వారు తెలిపారు.తన మేనకోడల్ని ఆడిస్తూ హీరో పాడే ఈ పాట సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని, సంగీత దర్శకుడు అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి ఈ పాటను ఆకట్టుకునేలా పాడారని మేకర్స్ తెలిపారు. స్వసిక విజయన్, బేబీ శ్రీరామ్‌దిత్య తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కేవీ గుహన్, నిర్మాణం: శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్.

# 'మహానటి'తో సుహాస్ చిత్రం

రొటీన్ సినిమాలు కాకుండా.. వైవిధ్యమైన సినిమాలు ఎంపిక చేసుకుంటూ.. కెరీర్‌లో ముందుకెళ్తుంది నటి కీర్తి సురేష్ . ఆమె నటిస్తున్న తాజా చిత్రం 'ఉప్పు కప్పురంబు'. ఈ సినిమాలో సుహాస్ హీరోగా నటిస్తున్నాడు. ఐవి శశి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని ఎల్లనార్ ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై రాధిక లావు నిర్మించారు. సినిమా బండి ఫేమ్ వసంత్ మురళీకృష్ణ కథను అందించారు. ఒక గ్రామం అసాధారణమైన సంక్షోభాన్ని ఎదుర్కోవడం.. అక్కడి ప్రజలు దానిని ఎలా పరిష్కరించుకుంటారు.. కీర్తికి ఆ గ్రామానికి ఉన్న సంబంధం ఏంటి అనే కథనంతో ఈ సినిమా తెరకెక్కినట్టు తెలుస్తోంది. అమెజాన్ ప్రైమ్ ఒరిజినల్ మూవీగా ఇది సిద్ధమైంది. తాజాగా ఈ సినిమా స్ట్రీమింగ్ తేదీని చిత్ర యూనిట్ వెల్లడించింది. జూలై 4వ తేదీన ఈ సినిమా అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇందుకు సంబంధించి ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. తెలుగుతో పాటు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి రానుంది.



# రామ్, ఉపేంద్రపై కీలక సన్నివేశాలు






ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్ చేస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన సూపర్ స్టార్ సూర్యకుమార్ అనే పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని అల్యుమినియం ఫాక్టరీలో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో రామ్, ఉపేంద్ర పాల్గొంటున్నారు. కీలక టాకీ పార్ట్ షూట్ చేస్తున్నారు. రామ్, ఉపేంద్ర కాంబినేషన్‌లో వచ్చే ఈ సీన్స్ సినిమాలో మేజర్ హైలెట్‌గా ఉండబోతున్నాయి. ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్స్ కథానాయికగా నటిస్తోంది.

## ఇటుక బట్టీలలో బాలల చేత వెట్టి చాకిరి.
### దీనిపై కలెక్టర్ దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



మంథని (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లాలో ఇటుక బట్టీలలో చిన్నపిల్లల చేత వెట్టి చాకిరి, శ్రమ దోపిడి జరుగుతుందని బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అలువాల రాజేందర్ పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లాలోని కొన్ని ఇటుక బట్టీలలో చిన్న పిల్లల చేత వెట్టి చాకిరి శ్రమ దోపిడి చేస్తున్నప్పటికీ ఇటుక బట్టి యజమానులు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు ఇక్కడ జరుగుతున్న అన్యాయాల గురించి వారి దృష్టికి తీసుకెళ్లినా వారి మీద ఎలాంటి చర్యలు తీసుకోకుండ అధికారులు మాకు తెలియదంటూ మాటలు దాటవేస్తున్నారనీ తెలిపారు. రాత్రి పగలు పనిచేస్తూ వెట్టి చాకిరి చేపిస్తు నిబంధనలు పాటించాలని మీటింగులు పెట్టి ఇటుక బట్టి ఓనర్స్ అందరిని నిబంధనలు పాటించాలని సూచించినప్పటికీ కార్యాచరణ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వలస కార్మికులకు న్యాయం జరిగితే ఎంతో సంతోషిస్తామని తెలిపారు. రాంపల్లి శివారులో ఉన్న ఇటుక బట్టి ఓనర్ నాయుడు ఇటుక పేరు పివిసి చిన్నపిల్లలతో వెట్టిచాకిరి చేస్తున్నారని, వారిని అడగగా నీవు ఎవరివి నన్ను అడగడానికి నీవు నా బట్టి దగ్గరకు ఇంకోసారి రావద్దని బూతులు తిట్టడం జరిగిందని వెంటనే బట్టి యజమానిపై అధికారులు చర్యలు తీసుకోవాలని చిన్న పిల్లల చేత వెట్టి చాకిరి చేయిస్తున్న ఇటుక బట్టి సీజ్ చేయాలని అలాగే చిన్న పిల్లలకు విముక్తి కలిగించాలని అలువాల రాజేందర్ పేర్కొన్నారు.

## “వికసిత్ భారత్” 11 ఏళ్ల ప్రయాణంలో అద్భుతాలు: ఈటెల

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఇంపీరియల్ గార్డెన్ లో ఈ నెల 22 తారీఖున జరగబోయే 11 ఏళ్ల పాలనపై ఈనెల 22 న భారీ సభ ఏర్పాటు పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.మల్కజిగిరి పార్లమెంటు సభ్యులు నిన్న కంటోన్మెంట్ లో ఉన్న ఇంపీరియల్ గార్డెన్ ని సందర్శించారు.”22”నా జరగబోయే కార్యక్రమానికి ఏ విధంగా ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని నేతల అభిప్రాయాలు సలహాలు సూచనలు పరిగణనలోకి తీసుకొని ముందుకు పోతున్నారు ఎంపీ.ఎన్డీయే హయాంలో గడిచిన పదకొండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిని ఛాయా చిత్రాలు ద్వారా గ్యాలరీ ఏర్పాటు చేయాలని ఈటల రాజేందర్ ప్రెస్ మీట్ లో పేర్కొన్నారు. అదిగాక సికింద్రాబాద్ కంటోన్మెంట్భారతీయ జనతా పార్టీ,కేంద్ర నాయకత్వం పదకొండు సంవత్సరాల మోడీ పరిపాలనలో జరిగిన అభివృద్ధి, ప్రపంచవ్యాప్తంగా దౌత్య రంగాలలో సాధించిన విజయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని పిలుపుమేరకు మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఇంపీరియల్ గార్డెన్స్ లో ఒక సభను ఏర్పాటు చేసుకోబోతున్నామని ఆయన అన్నారు. అలాగేఈనెల 22వ తారీఖున మోడీ 11 సంవత్సరాల పాలనపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయబోతున్నాం. అలానే సంవత్సర కాలంలో మల్కాజిగిరి ప్రజానీకానికి భాజపా చేసిన పనులను, ఉద్యమాల పరంపర, పరిష్కరించిన సమస్యలను మా ప్రజానీకానికి వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నేతలు విక్రమ్ రెడ్డి, గిరి వర్ధన్ రెడ్డి నాయకత్వంలో ఒక కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసుకొని ఏడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు ఈ వేదికపై వివరించి బోతున్నామన్నారు. ఎంపీ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కి మద్దతు తెలిపిన గేటెడ్ కమ్యూనిటీ ప్రజలు, బస్తీ వాసులు, కాలనీలలో ఉండే ప్రజల దగ్గరకు వెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సివిల్ మెంబర్ భానుక నర్మదా, భానుక మల్లికార్జున్, ప్రశాంత్, అజయ్, రవి, బి.ఎన్.శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మన్నవరానికి బిజెపి తెదేపా గ్రహణం




శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) మన్నవరంలో ఎన్టిపిసి బెల్ సంయుక్తంగా నిర్మింప తలపెట్టిన ఎన్బిపిపిఎల్ విద్యుత్ ఉపకరణాల తయారీ ప్రాజెక్టు భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీల కుట్ర కారణంగానే మద్యం తరంగా ఆగిపోయిందని తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ అన్నారు. శ్రీకాళహస్తిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో 20వేల మందికి పైగా ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మన్నవరం సమీపంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారం లోకి రాగానే ప్రాజెక్టులో ఉత్పత్తులను ఆపేయడంతోపాటు తదుపరి నిర్మాణాలను పూర్తిగా ఆపేసినట్లు పేర్కొన్నారు. దీంతో శ్రీకాళహస్తి ప్రాంతంలోని నిరుద్యోగులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమిలో బిజెపి భాగస్వాములుగా ఉన్నందున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ప్రాజెక్ట్ చూడాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో తాత్కాలిక ప్రజాప్రతిన పనిచేస్తున్న ఉద్యోగ గ్రంథాన్ని పెర్మనెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## స్కూల్ పిల్లల తీసుకెళ్లే వాహనాలు కండిషన్ ల ఉండాలి
### మోటార్ వాహన తనిఖీ అధికారి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి వారి కార్యాలయంలో శ్రీకాళహస్తి పట్టణంలోని పాఠశాలల, కళాశాలల కరస్పాండెంట్స్, ప్రిన్సిపల్ లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ ఈ కొత్త విద్యా సంవత్సరంలో పాఠశాల బస్సులు మంచి కండిషన్లో ఉంచుకోవాలని తెలిపారు. శ్రీకాళహస్తి పరిధిలో ఉన్న మొత్తం 90 బస్సులలో ఇప్పటివరకు 70 బస్సులు మాత్రమే ఫిట్నెస్ పొందాయని మిగిలిన 20 బస్సులు ఇంకా ఫిట్నెస్ తనిఖీ చేయించవలసిన అవసరం ఉందని తెలిపారు.అలాగే వారు మాట్లాడుతూ స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే ఆ వాహనం నడపడంలో కనీసం ఐదు సంవత్సరముల అనుభవం ఉండాలని మరియు వారి వయస్సు 60 సంవత్సరాలకి పైబడరాదని తెలియజేశారు.స్కూల్ యాజమాన్యాలు ఎప్పటికప్పుడు వాహనాల కండిషన్ తనిఖీ చేయాలని తెలియజేశారు.ప్రతి బస్సు నందు డ్రైవర్ తో పాటు ఒక అటెండర్ కచ్చితంగా ఉండాలని,ఈ అటెండర్ విద్యార్థులను బస్సు ఎక్కించినప్పుడు,దిగినప్పుడు సహాయ పడవలెను అని మరియు బస్సు నడుస్తున్నప్పుడు బస్సు తలుపును కచ్చితంగా లాక్ చేసి ఉంచవలనని తెలిపారు. పాఠశాల బస్సులకు సంబంధించిన నియమ నిబంధనలు తెలుపుతూ అందుకు సంబంధించిన ప్రభుత్వ ఆదేశాల కాపీలను అందరికీ అందజేశారు. ఈ సమావేశంలో ఆక్స్ఫర్డ్ స్కూలు కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మోటార్ వాహన తనిఖీ అధికారి వారు తెలిపిన నియమ నిబంధనల ప్రకారం బస్సులను నడుపుతామని విద్యార్థుల భద్రతపై జాగ్రత్త వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మరియు ఏర్పేడు పాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

## నిత్య సాయి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 82వ జ్ఞాన యజ్ఞము
### హనుమాన్ చాలీసా పై వ్యాఖ్యానం




మెట్ పల్లి (ప్రశ్న న్యూస్) ఉత్తమ గీత ప్రబోధక్, గీతా సత్సంగం వ్యవస్థాపక అధ్యక్షులు చీలమంతుల చత్రపతి పాత బస్టాండ్ దగ్గర ట్రెండ్స్ షోరూమ్ క్రింద సెల్లార్ లో ప్రారంభించారు 14 రోజుల పాటు హనుమాన్ చాలీసా పై వ్యాఖ్యానం ప్రతిరోజు జరుగుతుంది. హనుమాన్ చాలీసా లోని ప్రతి చౌపాయి లోని శ్లోకాల పై వివరణ ఇవ్వడం జరుగుతుంది. ప్రారంభ కార్యక్రమంలో శ్రీ చత్రపతి మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణం వల్ల మానసిక శాంతి , అన్ని రకాల బాధలు తొలగి, ఆ హనుమంతుని దయ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘు చిట్నేని మగ్రి భాస్కర్, మహాజన్ హరీష్, గాదే రమేష్, పడిగెల వెంకటేష్, నరేందర్ రెడ్డి, వడ్డేపల్లి శివ, అల్లాడి ప్రవీణ్, సుమారు 300 మంది భక్తులు పాల్గొన్నారు.

## ఐఐటి, నీట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన స్ఫూర్తి విద్యార్థులు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) జాతీయస్థాయిలో నిర్వహించే ఐఐటి, నీట్ ప్రవేశ పరీక్షల్లో మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. 2024 – 25 విద్యా సంవత్సరంలో స్ఫూర్తి జూనియర్ కళాశాల నుండి ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసి ఐఐటి జేఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 826 ర్యాంకుతో మేడ్చల్ మండలం రాజ బొల్లారం తండా గ్రామానికి చెందిన కరంతోడ్ బబ్లు నాయక్ ఐఐటి ఖరగ్ పూర్ లో మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించారు. స్ఫూర్తి జూనియర్ కళాశాలలో బైపిసి గ్రూప్ పూర్తిచేసుకుని నీట్ ప్రవేశ పరీక్షల్లో శ్రీ వైష్ణవి, ఎస్. వైష్ణవి, శ్రీనిధి, విష్ణువర్ధన్ రెడ్డి లు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచిర్యాంకులను సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులను సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం సోమవారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కమలాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవరాజ్ లు మాట్లాడుతూ మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో ఐఐటి తో పాటు నీట్ ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకులను సాధించడం అభినందనీయమని అన్నారు. కళాశాల యాజమాన్య సభ్యుల కృషితో అధ్యాపకుల ఉత్తమ బోధనతో విద్యార్థుల పట్టుదలతో ఇలాంటి గొప్ప ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. మేడ్చల్ పట్టణంలో ఇలాంటి ర్యాంకులు సాధించడం స్ఫూర్తి కళాశాలకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, గణేష్, రామ్ శంకర్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రావల్ కూల్, సైదోని గడ్డ తండాల సమస్యలు పరిష్కరిస్తా
### ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రావల్ కోల్, సైదోని గడ్డ తండాల సమస్యలు పరిష్కరిస్తానని మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రావల్ కోల్, సైదుని గడ్డ తండాలను ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం సందర్శించారు. తాండ లోని అంగన్వాడి కేంద్రాలను డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరానికి కూత వేటు దూరంలో ఉండి రోడ్డు మీద నుండి లోపల రావడానికి స్ట్రీట్ లైట్లు లేక తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ గ్రామంలోని మురికి నీళ్లను పంట పొలాలకు తరలిస్తున్నారని, ఆ నీళ్ల పారుతుంటే దుర్గంతో వరి కోసే సమయంలో మిషిన్లు రావడం లేదని ఆరోపించారు. మురికి కాల్వల సమస్య తీర్చాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారని పేర్కొన్నారు. ఈ సమస్యల ను త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. అంతకుముందు ఎంపీ ఈటల రాజేందర్ సైదోని గడ్డ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నందా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ రూరల్ అధ్యక్షుడు విక్రం రెడ్డి ఎల్లంపేట మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ మాజీ ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, నాయకులు మోహన్ రెడ్డి హైమావతి షామీర్పేట్ మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ అభివృద్ధి పథంలో ముందడుగు
### -100 మందికి పైగా భూ నిర్వాసితులకు పరిహారం చెక్కులు అందజేత
### - కూల్చివేత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా






రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల కారణంగా భూములు కోల్పోయిన నిర్వాసితులకు సోమవారం నష్టపరిహార చెక్కులను పంపిణీ చేశారు. తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు చేపట్టిన రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన బాధితులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీఓ రాధాబాయి పాల్గొని, మొత్తం 100 మందికి పైగా బాధితులకు పరిహారం చెక్కులు అందించామని వెల్లడించారు. ఇంకా పలువురు బాధితులు చెక్కులు స్వీకరించేందుకు సుముఖంగా ఉన్నట్లు ఆర్డీఓ తెలిపారు.

**- కూల్చివేతల పరిశీలన**

సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర ఆలయం వరకు చేపట్టిన కూల్చివేత పనులను పరిశీలించారు. స్థానిక అధికారులతో కలిసి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రాధాబాయి,మున్సిపల్, ఆర్ అండ్ బీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ చేయించిన బిజెపి నాయకులు చీట్నేని రఘు
### - ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ పాలసీ బాండ్ లు అందజేత
### - బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు



మెట్టుపల్లి (ప్రశ్న న్యూస్)జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి పట్టణంలోని జర్నలిస్టుల భద్రత కొరకు ఇన్సూరెన్స్ చేయించడం అభినందనీయం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పాలసీలు చేయించగా ఆ పాలసీ బాండ్లను సోమవారం రోజు డాక్టర్ రఘు చేతుల మీదుగా జర్నలిస్టులకు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ జర్నలిస్టుల భద్రత కొరకే ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించడం ఎంతో అభినందనీయం అని, ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఉన్న విలేకరులకు ప్రభుత్వం ద్వారా కూడా అందవలసిన సహాయ సహకారాల కోసం నేనెప్పుడూ పాటు పడుతా అని డాక్టర్ రఘు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, అఫ్రోజ్, బాశెట్టి హరీష్ విజయసాగర్, సభ్యులు ఆదిల్ పాషా, ఆగ సురేష్,ఏశమేని గణేష్ ,ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం
### మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని ( ప్రశ్న న్యూస్) రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రాష్ట్రంలోని 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానించినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ప్రారంభోత్సవ కార్యక్రమం, రైతు భరోసా విడుదల కార్యక్రమం అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియం నుండి ప్రత్యక్ష ప్రసారం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రంలోని రైతులతో రైతు వేదికల ద్వారా మాట్లాడారు. తదుపరి రైతు భరోసా విడుదల కార్యక్రమాన్ని ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రైతుల కోసం ప్రవేశపెడుతున్న పథకాలను వారి దరికి చేర్చేందుకు, రైతు వేదికల ద్వారా రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానించినట్లు తెలిపారు.ఇందులో భాగంగా మంథని మండలం సూరయ్యపల్లి రైతు వేదికలో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ లో మంథని ఆర్డిఓ సురేష్, ఏడిఏ అంజనీ, టీజీఈఆర్సీ సభ్యులు శశిభూషణ్ కాచే, మాజీ జెడ్పిటిసి సభ్యులు మూల సరోజన, మాజీ మార్కెట్ చైర్మన్ అజీమ్ ఖాన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రత్యూష, సాగర్, రైతులు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు రైతులు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించారు.

# అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న మల్కాజిగిరి సర్కిల్ అధికారులు

- ఫిర్యాదులు చేసిన స్పందించని డిప్యూటీ కమిషనర్ రాజు, ఏసీపి బాల శ్రీనివాస్
- నోటీసులు ఇస్తారు మౌనం వహిస్తారు అంతా మామూళ్ల మాయనేనా.?
- అధికారులు అవినీతి చేయడానికి ఉన్నారా.? అక్రమాలపై చర్యలు తీసుకోరా.?





మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం నందు అవినీతి అక్రమాలు భారీగా చోటు చేసుకుంటున్నాయని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన స్పందించకపోవడం అనేక అనుమాలకు తావిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం అందించవలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు చేస్తూ కోట్ల డబ్బు జేబుల్లో నింపుకుంటున్నారని ఈ విషయంపై డిప్యూటీ కమిషనర్ రాజుకు, ఏసిపి బాల శ్రీనివాస్ కు ఎన్ని ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదంటూ మండిపడుతున్నారు. ప్రజా ప్రతినిధుల పేరుతో ఇక్కడ అక్రమాలు చేయడం గల్లీ నాయకులకు అలవాటుగా మారిందని దానిని అడ్డుపెట్టుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అందిన కాడికి దండుకోవడమే ఒక డ్యూటీ గా పెట్టుకున్నారని మండిపడుతున్నారు. జి ప్లస్ టు అనుమతులు తీసుకొని భారీగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని కమర్షియల్ నిర్మాణాలు జరుగుతున్నాయని ఎన్ని ఫిర్యాదులు చేసిన మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు డిప్యూటీ కమిషనర్ స్పందించకపోవడం వాళ్ల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా మారిందని స్థానికులు పేర్కొన్నారు. మల్కాజ్గిరి లోని ప్రేమ్ విజయనగర్ కాలనీలో డిఎం హాస్పిటల్ పక్కన పక్కింటి నెంబర్ 10%-%349/3 ఓ భారీ అక్రమ నిర్మాణం జరుగుతుందని అధికారులకు ఈ నిర్మాణంపై ఎన్ని ఫిర్యాదులు వచ్చిన పత్రికలో కథనాలు వచ్చిన సెక్షన్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ కేవలం నోటీసులు పూర్తిగా జారీ చేసి చర్యలు తీసుకోక పోవడం వాళ్ల అవినీతికి నిదర్శమని స్థానికులు మండిపడుతున్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలో ప్రజాప్రతినిధుల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన జోనల్ కమిషనర్ రవి కిరణ్, జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి మల్కాజిగిరి సర్కిల్ అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ చేయించి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డిని కేటీఆర్ రెచ్చగొడుతున్నారు

- తోడేళ్లలా దోచుకుని వినయం నటిస్తున్నారని మండిపాటు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు జైలుకు వెళ్లాలని కుతూహలంగా ఉన్నట్లు కనిపిస్తోందని రాష్ట్ర మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ విచారణకు హాజరయ్యే ముందు కేటీఆర్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె ఈ విధంగా స్పందించారు. వీలైనంత త్వరగా జైలుకు వెళ్లేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేటీఆర్ రెచ్చగొడుతున్నారని సీతక్క అన్నారు. “కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్లివచ్చి బీసీ ఎజెండాను అందుకున్నారు. తాను వెనుకబడ్డాననే భావనతో కేటీఆర్ కూడా జైలుకు వెళ్లి ఏదైనా పథకం రచించాలని అనుకుంటున్నారేమో” అంటూ వ్యంగ్యంగా అన్నారు. కేటీఆర్ మాటల్లో పొగరు కనిపిస్తోందని ఆమె మండిపడ్డారు. ఏదో ఆశించే కేటీఆర్ జైలుకు వెళ్లాలని అనుకుంటున్నారని, తోడేళ్లలా దోచుకుని ఇప్పుడు వినయం నటిస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. “కేటీఆర్ పొగరుతో మాట్లాడుతుంటే, మా ముఖ్యమంత్రి పౌరుషంతో మాట్లాడుతున్నారు” అని సీతక్క వ్యాఖ్యానించారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు, ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో భాగంగా కేటీఆర్ ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణకు వెళ్లేముందు ఆయన ఒక ట్వీట్ చేశారు. ఇప్పటికే మూడుసార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు పిలిచినా తాను హాజరవుతానని అందులో పేర్కొన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి కొందరు రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్టు కూడా చేసుకోవచ్చని కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తాను జైలుకు వెళ్లి వచ్చానని, తనకు జైళ్లు, కేసులు కొత్తేమీ కాదని ఆయన తన ట్వీట్‌లో తెలిపారు. కేటీఆర్ జైలు గురించి చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క పైవిధంగా స్పందించారు.

# కేటీఆర్‌కు మద్దతుగా నిలిచిన కవిత

- ప్రధాన సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే విచారణలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆయన సోదరి, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మద్దతుగా నిలిచారు. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ఏసీబీ చేపట్టిన విచారణ నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ విచారణ జరుగుతోందని, ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. “ఏ పార్టీలోనైనా లోపాలుంటే అధినేత దృష్టికి తీసుకెళ్లడం సహజం. అంతమాత్రానికే దాన్ని భూతద్దంలో చూడాల్సిన పనిలేదు. మా పార్టీలోని లోపాలను మేం సరిదిద్దుకుంటాం. మాపై ఎవరైనా దాడి చేస్తే ఊరుకోబోం” అని స్పష్టం చేశారు. తమ పార్టీ కార్యకర్తలను, నేతలను బయటకు రాకుండా అడ్డుకోవడం దారుణమని ఆమె మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసాను కేవలం ఒకసారే, అదీ 60 శాతం మంది రైతులకే అందించిందని కవిత విమర్శించారు. “మిగిలిన 40 శాతం మంది రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలి. గత యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల లోపు భూమి ఉన్నవారికే ఇస్తారా, లేక రైతులందరికీ వర్తింపజేస్తారా అనే దానిపై ప్రభుత్వం నుంచి స్పష్టత కొరవడింది” అని ఆమె మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.

# మున్సిపల్ అధికారులు కళ్లు మూసుకుని తిరుగుతున్నారా.? హైకోర్టు తీవ్ర ఆగ్రహం

- నిర్మాణం పూర్తయ్యే వరకు అధికారులు ఏం చేస్తారని సూటి ప్రశ్న

- అక్రమ నిర్మాణాలు.. ఆపై కూల్చివేతలు
- మున్సిపల్ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన న్యాయస్థానం
- కూల్చివేతల పేరుతో డ్రామాలు ఆపాలంటూ ఘాటు వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాల విషయంలో మున్సిపల్ అధికారుల వైఖరిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భవన నిర్మాణాలు పూర్తయ్యేంత వరకు అధికారులు ఏం చేస్తున్నారని, ఆ సమయంలో కళ్లు మూసుకుని వ్యవహరిస్తారా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. సోమవారం, శేరిలింగంపల్లి, గుట్టల బేగంపేట ప్రాంతానికి చెందిన ఒక భవన నిర్మాణదారుడు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. “కోర్టు ఏదైనా ఆదేశాలు జారీ చేసిన తర్వాత మీరు స్పీకింగ్ ఆర్డర్ ఇస్తారు. ఈలోగా అక్కడ భవన నిర్మాణం మొత్తం పూర్తయిపోతుంది. ఆ తర్వాత కూల్చివేత పేరుతో డ్రామా మొదలుపెడతారు” అంటూ అధికారుల తీరుపై మండిపడింది. ప్రాంతాల వారీగా పర్యవేక్షణకు అధికారులు, సిబ్బంది ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలు ఎలా సాధ్యమవుతున్నాయని హైకోర్టు ప్రశ్నించింది. “పన్నులు వసూలు చేసేటప్పుడు మాత్రం ఆ భవనం వివరాలన్నీ మీకు కచ్చితంగా తెలుస్తాయి. కానీ, అక్రమంగా నిర్మిస్తున్నప్పుడు మాత్రం మీ దృష్టికి రాదా.?” అని నిలదీసింది. ఇలాంటి నిర్లక్ష్య వైఖరి వల్లనే అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని అభిప్రాయపడింది. ప్రస్తుత పిటిషన్‌కు సంబంధించి, బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (బీఆర్ఎస్)పై ప్రభుత్వం నిర్ణయం తీసుకునేంత వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం, ఈ కేసు తదుపరి విచారణను వచ్చే నెలకు (జులై) వాయిదా వేసింది.

కోర్టు స్టే పేరుతో చాలామంది అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని వాటిపై అధికారులు పూర్తిస్థాయి నివేదిక కోర్టుకు సమర్పిస్తే స్టే తొలగింపుకు అడ్డు ఉండదని అధికారులు స్టే వెకెట్ చేయకుండా పూర్తి సమాచారం కావాలని ఇవ్వడం లేదు.

# కాప్రా సర్కిల్ పరిధిలో అవినీతిదే రాజ్యం

- కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాలలో అధికారుల చేతివాటం - ఫిర్యాదులు చేసిన పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న స్పందన కరువు - జోనల్ కమిషనర్ స్పందించేనా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు జరిగే నా.?







**కాప్రా(ప్రశ్న న్యూస్)** ఎల్బీనగర్ జోన్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి దందాకు అంతం లేకుండా పోయింది. అక్రమ నిర్మాణాలకు అడ్డాగా కాప్రా టౌన్ ప్లానింగ్ విభాగం మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల బాధ్యతారాహిత్యం అక్రమార్కులకు అండదండలు అందించడంతో అక్రమ సంపాదనే ధ్యేయంగా అధికారుల తీరు మారిందని స్థానికులు మండిపడుతున్నారు. అధికారయంత్రాంగం

చైన్‌మెన్ లు, సెక్షన్ ఆఫీసర్, ఏసిపి, డిసి చేతివాటం తో టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అవినీతి అధికారులు అడ్డగోలుగా ఆకాశమే హద్దుగా బహుళ అంతస్తుల భవనాలు యదేచ్ఛగా నిర్మిస్తున్న అవినీతి అధికారులు చర్యలు తీసుకోరా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిని చూడలేకపోతున్నామంటూ ఏసీబీ దయ తలచి ఇలాంటి అవినీతి అధికారుల పై వెంటనే దాడులు చేసి అక్రమంగా సంపాదించిన కోట్ల ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు. కాప్రా పరిధిలో అధికారులు మారినా అక్రమ నిర్మాణాలకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. ఓ వైపు ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తూ హైడ్రా లాంటి ప్రత్యేక వ్యవస్థలను ప్రవేశపెట్టి భారీ భవనాలను సైతం కూల్చివేస్తుంటే మరోవైపు కాప్రా సర్కిల్ పరిధిలో అంతే వేగంగా అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. కాప్రా సర్కిల్ లో అధికారులు అక్రమ నిర్మాణాలను పట్టించుకోకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అయ్యప్ప స్వామి గుడి వీధిలో కమల నగర్ లోని ఎదురింటి నెంబర్ 1%-7-%233/2 ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా ఒక భారీ అక్రమ నిర్మాణం. మరో అక్రమ నిర్మాణం ఎదురింటి నెంబర్ 1%-7-%78 స్టిల్ట్ ప్లస్ టు అనుమతులు తీసుకొని ఎలాంటి సెట్ బ్యాగులు లేకుండా అక్రమ అంతస్తుల తో పాటు కమర్షియల్ దుకాణాలు వేస్తున్నారు. మరో అక్రమ నిర్మాణం ఎదురింటి నెంబర్ 1%-7-%775 అయితే ఎలాంటి సెట్ బ్యాగులు లేకపోవడంతో పాటు దుకాణాలు వేసి కమర్షియల్ నిర్మాణం చేశారని అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం, అండతో అక్రమ నిర్మాణదారులు చెలరేగిపోతున్నారు. ఫలితంగా అనుమతులు లేకుండానే పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నాయి. సర్కిల్ పరిధిలో ఉన్న డివిజన్లలో కొన్ని ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానికుల అభ్యర్థనలపై అధికార యంత్రాంగం స్పందించకపోవడంతో డిప్యూటీ కమిషనర్, ఎసిపి ‘డోంట్ కేర్’ ధోరణిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతుల కోసం దరఖాస్తు చేసిన వారు వేర్వేరు కారణాలు చూపుతూ నిర్మాణాలు చేబడుతున్నారనే ఆరోపణలున్నాయి. అక్రమ నిర్మాణాలను చూసి కొందరు భయాందోళనకు గురవుతున్న యజమానుల నుంచి అధికారులు ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చైన్‌మెన్ నుంచి ప్లానింగ్ విభాగాల్లోని అధికారులు సిబ్బంది అక్రమ ఆదాయ కోసం ఇటువంటి నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితులపై జోనల్ కమిషనర్ స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుంటే, భవిష్యత్తులో కాప్రా సర్కిల్ పరిధిలో పరిస్థితి చేతి దాటే ప్రమాదం ఉందని తాగునీటికి డ్రైనేజీ వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## డిప్యూటీ కమిషనర్ స్పందించాలని స్థానికుల విన్నపం

కాప్రా సర్కిల్ పరిధిలోని ఉన్న డివిజన్లో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికుల నుండి చాలా ఫిర్యాదులు అందుతున్నాయని దీనిపై వెంటనే కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చి వేయించే అర్హత ఇప్పుడు డిప్యూటీ కమిషనర్ కు ఉందని డిప్యూటీ కమిషనర్ ప్రస్తుతం నోడల్ ఆఫీసర్ కాబట్టి కాప్రా సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేతలకు ఆదేశాలు జారీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588